


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 19 | బుధవారం 27 - 8 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 19 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 26 WEDNESDAY AUGUST 2025 PAGES : 8 Rs :2-00


## ట్రాప్‌లో రాజకుమారుడు.. ఆ 'స్పై క్వీన్'కు చెక్ పెట్టిన అజిత్ డోభాల్..!

న్యూఢిల్లీ: చరిత్రలో రాజ్యాధికారాన్ని సొంతం చేసుకునేందుకు ఎత్తులకుపైఎత్తులు, కుట్రలు, వలపువలలు ఇలా ఎన్నో కనిపిస్తుంటాయి. అలాగే ఒక రాజకుమారుడు విదేశీ వనిత చేతిలో చిక్కిపోయాడు. అధికారం తన హస్తగతం చేసుకునేందుకు ఆమె గట్టి ప్రయత్నాలు చేస్తోన్న తరుణంలో ప్రస్తుత జాతీయ భద్రతాసలహాదారు అజిత్ డోభాల్ రంగంలోకి దిగారు. ఆ స్పై క్వీన్‌కు చెక్ పెట్టారు. 'అజిత్ డోభాల్: ఆన్ ఏ మిషన్' పేరిట డి.దేవదత్ రాసిన పుస్తకంలో ఆ స్టోరీని సమగ్రంగా వివరించారు. హిమాలయరాజ్యం సిక్కిం ను 1642 నుంచి చోగ్యాల్ వంశం పాలించింది. బ్రిటిషర్ల పాలనలో ఒక జూనియర్ ప్రిన్స్‌లీ స్టేట్‌గా ఆ రాజ్యం కొనసాగింది. స్వాతంత్ర్యం అనంతరం సిక్కిం అంతర్గత కార్యకలాపాలు చోగ్యాల్ రాజకుటుంబం చూడగా.. విదేశాంగ విధానం, రక్షణ పరమైన అంశాలను భారత ప్రభుత్వం పర్యవేక్షించేది. అలా కొనసాగుతోన్న తరుణంలో 1965లో రాజు సర్ తాషి నామ్‌గ్యాల్ కన్నుమూశారు. అప్పుడు ఆయన కుమారుడు పాల్డెన్ తొండుప్ నామగ్యాల్ అధికారంలోకి వచ్చారు. భారత్‌లో విద్యాభ్యాసం చేసిన ఆయనకు మన దేశానికి అనుకూలుడనే పేరు కూడా ఉంది. సరిగ్గా అప్పుడే కథ మొత్తం అడ్డం తిరిగింది. 1963లో అధికారాన్ని చేపట్టకముందు



ఈ రాజకుమారుడు అమెరికా యువతి ప్రేమలో పడ్డారు. ఆమె పేరు హోప్‌కుక్. నిజానికి ఆమె ప్రేమ పేరుతో అతన్ని ట్రాప్ చేసిందని చెప్పవచ్చు. అందమైన ఆమెకు యూఎస్ నిఘా సంస్థతో సంబంధాలు ఉన్నాయనే పుకార్లు వచ్చాయి. అప్పటికే ఆమె ప్రేమలో మునిగిన పాల్డెన్ తొండుప్ .. ఆమెకు భార్యస్థానం ఇచ్చి రాణిని చేశారు. అందుకు తగ్గట్టే ఆమె వ్యవహరించింది. సిక్కిం పౌరురాలిగా మారేందుకు అమెరికా పౌరసత్వాన్ని వదులుకుంది. ఈ పరిణామాలను నిశితంగా గమనించిన భారత ప్రభుత్వం ఒక చురుకైన నిఘా అధికారిని రంగంలోకి దింపింది. ఆయనే అజిత్ డోభాల్ . అప్పటికే మిజోరంలోని తిరుగుబాటును నిర్వీర్యం చేసిన ఘనతను సొంతం చేసుకున్నారు. ఎలాంటి హడావుడి లేకుండా ప్రజల మధ్యలో తిరుగుతూ అత్యంత కచ్చితత్వంతో అక్కడి రాజకీయాలను అర్థం చేసుకున్నారు. చోగ్యాల్, అమెరికా రాణి పట్ల ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని కేంద్రప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలో అజిత్ పేర్కొన్నారు. 1973లో సిక్కింలో నిరసనలు చెలరేగాయి. రాజరికానికి వ్యతిరేకంగా, ప్రజాస్వామ్యం కావాలంటూ డిమాండ్లు వెల్లువెత్తాయి. దాంతో 1975లో ఒక ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. భారత్‌లో భాగమయ్యేందుకు తాము సిద్ధమంటూ అందులో ప్రజలు స్పష్టంగా తేల్చిచెప్పారు. దాంతో కేంద్ర ప్రభుత్వం 35వ రాజ్యాంగ సవరణ చేసి.. సిక్కింను 22వ రాష్ట్రంగా భారత్‌లో విలీనం చేసింది. ఒక స్పై క్వీన్ చేతిలో కూరుకుపోతున్నట్టు కనిపించిన ఆ హిమాలయ రాష్ట్రం.. రాణి ప్రభావాన్ని డోభాల్ సరిగా అంచనా వేయడంతో భారత్‌లో భాగమైంది. ఈ విలీనంతో హోప్‌కుక్ అధ్యాయం ముగిసిపోయింది. ఆమె రాజుకు విడాకులు ఇచ్చి, అమెరికాకు వెళ్లిపోయింది. అప్పటి అధ్యక్షుడు గెరాల్డ్ ఫోర్డ్ ఆమె పౌరసత్వాన్ని పునరుద్ధరించారు. ఒక విఫల మిషన్ తర్వాత అమెరికా తన ఏజెంట్‌ను వెనక్కి పిలిచిందని.. ఈ వ్యవహారం మొత్తాన్ని ఒక లైన్‌లో రచయిత అభివర్ణించడం ఆనాటి పరిస్థితులను మళ్లీ గుర్తుకు తెచ్చింది.

## చంద్రబాబు మార్క్ ప్రక్షాళన

### బదిలీలు, కీలక నియామకాలు..!

అమరావతి: ప్రభుత్వ యంత్రాంగ ప్రక్షాళన కు సీఎం చంద్రబాబు నిర్ణయించారు. భారీగా ఐఏఎస్, ఐపీఎస్ ల బదిలీలకు కసరత్తు జరుగుతోంది. కొంత కాలంగా బదిలీల పైన చర్చ సాగుతున్నా.. ఇప్పుడు కొలిక్కి వచ్చింది. రాష్ట్ర స్థాయి తో పాటుగా పలు జిల్లాల కలెక్టర్లు.. ఎస్పీలకు స్థాన చలనం ఖాయం గా కనిపిస్తోంది. ప్రధాన శాఖల అధిపతులు మారనున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 15 నెలల కాలం పూర్తి కానుండటంతో... అధికారుల పనితీరు ప్రామాణికంగా మార్పులు చేసేందుకు సీఎం చంద్రబాబు సమాయత్తం అయ్యారు. కూటమి ప్రభుత్వంలో పూర్తి స్థాయి ప్రక్షాళన దిశగా సీఎం చంద్రబాబు కసరత్తు చేస్తున్నారు. మరో సారి భారీ స్థాయిలో ఐఏఎస్, ఐపీఎస్ బదిలీలకు రంగం సిద్ధమైంది. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత ఒకే సారి 62 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేశారు. అదే విధంగా భారీ స్థాయిలో ఐపీఎస్ బదిలీలు జరిగాయి. పాలనా సౌలభ్యం కోసం మధ్యలో కొందరి అధికారుల బదిలీలు జరిగాయి. ఇక.. ఏడాది పాలన పూర్తయిన తరువాత అధికారుల పనితీరు ఆధారంగా మార్పులు చేయాలని డిసైడ్ అయ్యారు. ఇప్పుడు ఈ మేరకు కసరత్తు పూర్తయినట్లు తెలుస్తోంది. ప్రధాన శాఖల అధిపతుల నుంచి జిల్లా కలెక్టర్ల వరకు బదిలీల జాబితాలో ఉన్నట్లు సమాచారం. పలు ప్రధాన శాఖల్లో మంత్రులు – శాఖాధిపతుల మధ్య సమన్వయం సరిగ్గా లేదు. దీంతో, వీరి విషయంలోనూ చంద్రబాబు నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. అమరావతి వ్యవహారాలు కీలకంగా



మారుతున్నాయి. దీంతో.. రాజధాని పరిధి ఉన్న గుంటూరు జిల్లా కలెక్టర్ మార్పు ఖాయం గా కనిపిస్తోంది. ఆరోగ్య, వ్యవసాయ, కార్మిక, విద్యుత్ శాఖల్లోనూ ముఖ్య అధికారులకు స్థాన చలనం కలగనున్నట్లు సమాచారం. పలువురు సీనియర్ ఐపీఎస్ అధికారుల బాధ్యతల్లోనూ మార్పులు చేసేందుకు కసరత్తు జరుగుతున్నట్లు తెలుస్తోంది. దాదాపు ఆరు జిల్లాల ఎస్పీలు మారే అవకాశం కనిపిస్తోంది. కరెక్ట్ ఆఫీసర్ ఇన్ కరెక్ట్ పొజీషన్ అన్న పద్దతిలో అన్నీ పరిశీలించి బదిలీలపై చంద్రబాబు కసరత్తు పూర్తి చేసినట్లు సమాచారం. దీంతో, ప్రభుత్వం అధికారికంగా జారీ చేసే ఉత్తర్వుల పైన ఆసక్తి నెలకొంది.

## సముద్రంలో శత్రువులకు చెక్.. నౌకాదళంలోకి రెండు స్వదేశీ యుద్ధనౌకలు

భారత రక్షణ రంగంలో స్వదేశీ పరిజ్ఞానం మరోసారి తన సత్తాను చాటింది. దేశీయంగా నిర్మించిన రెండు అత్యాధునిక నీలగిరి-క్లాస్ స్టెల్త్ యుద్ధనౌకలు 'ఐఎన్ఎస్ హిమగిరి', 'ఐఎన్ఎస్ ఉదయగిరి' మంగళవారం నౌకాదళంలోకి ప్రవేశించాయి. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో ఈ రెండు యుద్ధనౌకలను లాంఛనంగా ప్రారంభించారు. దేశంలోని రెండు వేర్వేరు ప్రతిష్ఠాత్మక షిప్‌యార్డ్‌ల నుంచి ఒకేసారి రెండు ప్రధాన యుద్ధనౌకలను ప్రారంభించడం ఇదే మొదటిసారి కావడం విశేషం. ప్రాజెక్ట్ 17 ఆల్ఫా (పీ-17ఏ)లో భాగంగా ఈ యుద్ధనౌకలను నిర్మించారు. ఇందులో 75 శాతానికి పైగా స్వదేశీ పరికరాలను, సాంకేతికతను వినియోగించారు. ఇది 'ఆత్మనిర్భర్ భారత్' స్ఫూర్తికి నిదర్శనమని అధికారులు తెలిపారు. ఐఎన్ఎస్ హిమగిరిని కోల్‌కతాలోని గార్డెన్ రీచ్ షిప్‌బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్ (జీఆర్ఎస్ఈ) నిర్మించగా, ఐఎన్ఎస్ ఉదయగిరిని ముంబైలోని మజగావ్ డాక్ షిప్‌బిల్డర్స్ (ఎండీఎల్) తయారుచేసింది. ఈ రెండు నౌకలు ఒకేసారి దళంలోకి చేరడం, దేశీయ నౌకా నిర్మాణ సామర్థ్యం ఎంతగా పెరిగిందో తెలియజేస్తోందని రక్షణ వర్గాలు వెల్లడించాయి.

## కూటమి ప్రభుత్వానికి మానవత్వం లేదు: షర్మిల




అమరావతి: దివ్యాంగుల పెన్షన్ల రీ-వెరిఫికేషన్ పేరుతో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులను వేధిస్తోందని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శించారు. అనర్హులను ఏరివేసే నెపంతో, అర్హులైన దివ్యాంగుల పింఛన్లను సైతం తొలగించి వారి పొట్టకొట్టాలని చూడటం దారుణమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వానికి దివ్యాంగుల పట్ల మానవత్వంలేదంటూ ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా షర్మిల స్పందిస్తూ, "బోగస్ పెన్షన్లను గుర్తించి, దొంగ సర్టిఫికెట్లతో లబ్ధి పొందుతున్న వారిని ఏరివేయడాన్ని కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తుంది. అలాంటి సర్టిఫికెట్లు ఇచ్చిన వైద్యులపై కూడా కఠిన చర్యలు తీసుకోవాల్సిందే. కానీ, ఆ ప్రక్రియ పారదర్శకంగా ఉండాలి. రీ-వెరిఫికేషన్ పేరుతో ఏళ్ల తరబడి పెన్షన్ మీద ఆధారపడి జీవిస్తున్న నిజమైన వికలాంగులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదు" అని అన్నారు. ప్రభుత్వం నోటీసులు జారీ చేసిన 1.20 లక్షల మందిలో అత్యధికులు అర్హులే ఉన్నారని తమకు సమాచారం అందిందని షర్మిల పేర్కొన్నారు. ప్రభుత్వం రూపొందించిన అనర్హుల జాబితాను మరోసారి క్షుణ్ణంగా పరిశీలించాలని ఆమె డిమాండ్ చేశారు. "వికలాంగుల జీవితాలతో రాజకీయాలు చేయడం తగదు. ప్రభుత్వం వారి పట్ల మానవత్వంతో వ్యవహరించాలి. అర్హులైన ఏ ఒక్కరికీ అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది" అని ఆమె హితవు పలికారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తక్షణమే జోక్యం చేసుకోవాలని షర్మిల కోరారు. అర్హులుగా తేలిన వారి పెన్షన్లను వెంటనే పునరుద్ధరించి, వారికి న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ తరఫున ఆమె డిమాండ్ చేశారు.

## భూమన కరుణాకర్‌రెడ్డిని తిరుపతి నుంచి తరిమికొట్టాలి

### తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు

తిరుపతి: తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను కాపాడేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. ముంతాజ్ హోటల్ వ్యవహారంపై పద్మావతి అతిథిగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కోట్లాది రూపాయల తితిదే నిధులు వైకాపా నేతలు మింగేశారని ధ్వజమెత్తార"ఏడు కొండలను



ఆనుకొని ఉన్న ప్రాంతాన్ని ముంతాజ్ హోటల్‌కు కేటాయించడం వైకాపా చేసిన తప్పు. పవిత్ర తిరుమలలో ముంతాజ్ హోటల్ నిర్మాణం సరికాదని చంద్రబాబు చెప్పారు. యాజమాన్యాన్ని ఒప్పించి మరోచోట 25 ఎకరాలు తీసుకునేందుకు చంద్రబాబు ఒప్పించారు. తితిదే భూములను ప్రైవేటు సంస్థలకు ఇస్తున్నారని దుష్ప్రచారం చేస్తున్నారు. ఈ అంశంలో సీబీఐ విచారణ జరిపించాలని వైకాపా నేతలు అడగటం హాస్యాస్పదం. వైకాపా నేతలు డబ్బు వెదజల్లి అందరినీ కొనేందుకు అలవాటుపడ్డారు. మేం బోర్డులోకి వచ్చాక అవినీతికి ఆస్కారం లేకుండా పనిచేస్తున్నాం. ముంతాజ్ హోటల్‌కు భూములు ఇచ్చేందుకు అజయ్ అనే వ్యక్తిని బెదిరించారు. సాక్షాత్తూ జగనే.. అజయ్‌కు పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో తుపాకి పెట్టి బెదిరించారు. తిరుపతిలో నివసించేందుకు భూమన కరుణాకర్‌రెడ్డి అనర్హుడు. అతన్ని తిరుపతి నుంచి తరిమికొట్టాలి" అని బీఆర్ నాయుడు అన్నారు.

## ఏపీ మద్యం కేసు.. నిందితులకు రిమాండ్ పొడిగింపు



అమరావతి: ఏపీ మద్యం కేసు లో నిందితులకు ఏసీబీ కోర్టు వచ్చేనెల 9 వరకు రిమాండ్ పొడిగించింది. గతంలో విధించిన రిమాండ్ నేటితో ముగియడంతో సిట్ అధికారులు నిందితులను న్యాయస్థానంలో హాజరుపరిచారు. రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డి రిమాండ్‌లో ఉన్నారు. విజయవాడ జిల్లా జైలులో 9 మంది నిందితులు, గుంటూరు జిల్లా కారాగారంలో ఇద్దరు ఉన్నారు.

## బిహార్ 'ఓట్ల చోరీ' విమర్శలు.. ప్రజాభిప్రాయం కోరనున్న ఈసీ

న్యూఢిల్లీ : కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ సర్కారు ఎన్నికల సంఘం తో కుమ్మక్కై బిహార్ ప్రజల ఓట్లను దొంగిలించే ప్రయత్నాలు చేస్తోందని ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. తాము చేపట్టిన బిహార్ ఓటర్ల జాబితా సవరణ కు సంబంధించిన వివిధ అంశాలపై తమ




అభిప్రాయం తెలపాలని రాష్ట్ర ప్రజలను కోరేందుకు పోల్‌ప్యానల్ ఐదు ప్రశ్నలను సిద్ధం చేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. అవి

-ఓటర్ల జాబితాలను సవరించి, విస్తృతంగా పరిశీలించాలా?

-చనిపోయిన వారి పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించాలా?

- రెండు ప్రాంతాల్లో నమోదైన ఓటర్ల పేర్లను ఒకదగ్గరి నుంచి తొలగించాలా?

-ఇతర రాష్ట్రాల్లో స్థిరపడిన ఓటర్లను జాబితా నుంచి మినహాయించాలా?

-విదేశీయులు, ఇతర రాష్ట్రాల ప్రజల ఓటు హక్కును తిరస్కరించాలా?

ఈ ప్రశ్నల ఆధారంగా బిహార్ వ్యాప్తంగా సర్వే చేసి ఓటర్ల జాబితా సవరణపై ప్రజలు ఏమనుకుంటున్నారనే విషయాన్ని స్వయంగా తెలుసుకోవడానికి ఎన్నికల కమిషన్ ఈ చర్యలు తీసుకుంటున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. అనంతరం ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలపై తగిన సమాధానం చెప్పేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. బిహార్‌లో ఓటరు జాబితా నుంచి దాదాపు 65 లక్షల మంది ఓటర్లను తొలగించామని పేర్కొంటూ ఈసీ ఇటీవల ముసాయిదా విడుదల చేసింది. ఓటర్ల జాబితాలో అక్రమాలు చోటుచేసుకున్నాయంటూ విపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి. గుజరాత్ వ్యక్తులు బిహార్‌లో ఓటర్లుగా మారుతున్నారని, ప్రాణాలతో ఉన్న వారిని చనిపోయినట్లుగా పేర్కొంటూ వారిని జాబితా నుంచి తొలగిస్తున్నారని పేర్కొన్నాయి. తొలగించిన ఓటర్ల పేర్లను వెల్లడించాలని డిమాండ్ చేస్తూ విపక్షాలు సుప్రీం కోర్టులో పిటిషన్లు వేశాయి. వీటిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం ఎస్ఐఆర్ కింద తొలగించిన 65 లక్షల మంది పేర్లను వెల్లడించాలని ఈసీకి సూచించింది.

## ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు

### రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్



విశాఖపట్నం: ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. కొత్తగా తయారు చేసిన యుద్ధ నౌకలు 'ఉదయ గిరి (ఎఫ్35)', 'హిమగిరి (ఎఫ్34)'లను విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజ్‌నాథ్ సింగ్ జాతికి అంకితం చేశారు. ఈ నౌకలను డిజైన్, స్టెల్త్, ఆయుధాలు, సెన్సార్ వ్యవస్థల్లో అత్యాధునిక సాంకేతికతో తయారు చేశారు. దేశంలోని వేర్వేరు షిప్‌యార్డులలో నిర్మించిన రెండు ఫ్రంట్‌లైన్ సర్ఫేస్ యుద్ధ నౌకలను ఒకేసారి జాతికి అంకితం చేయడం ఇదే ప్రథమం. బ్లూ వాటర్ పరిస్థితుల్లో రక్షణ బాధ్యతలను నిర్వర్తించే సామర్థ్యం ఈ నౌకల సొంతం. ఈ రెండు నౌకలు బహుళ పాత్రలు పోషించనున్నాయని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. "స్వదేశీ యుద్ధనౌక సామర్థ్యానికి ఈ నౌకలు ప్రతీక. ఆత్మనిర్భర్ భారత్‌కి ఇవి నిదర్శనం. సాంకేతిక పరిజ్ఞానం ఈనౌకల తయారీలో ప్రతిబింబిస్తోంది. 2050 నాటికి 200 యుద్ధనౌకలు నిర్మాణం చేస్తాం" అని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు.

# ఎరువులు, పురుగు మందులు కొరత లేకుండా ప్రతి రైతుకు అందేలా చర్యలు తీసుకుంటాం

## బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



రాయల్ జర్నలిజం (బాపట్ల) ఆగష్టు 25 :బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం, యాజలి, దుండివారిపాలెం గ్రామాలలో మంగళవారం ఆయన విస్తృతంగా పర్యటించారు.రైతులకు అవసరమైనంత ఎరువులు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ చెప్పారు. కర్లపాలెం మండలం మన గ్రోమర్ ఎరువులు, పురుగుమందుల దుకాణాన్ని ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. దుకాణంలోకి వెళ్లి ఇప్పటివరకు వచ్చిన ఎరువులు, విక్రయాలపై ఆరా తీశారు. సంబంధిత దస్త్రాలు, విక్రయాలు జరిగిన బిల్లులను ఆయన నిశితంగా పరిశీలించారు. యూరియా, డిఏపి కావాలని రైతుల నుంచి డిమాండ్ ఉందని చెప్పడంతో దుకాణానికి సంబంధించిన గోదామును కలెక్టర్ పరిశీలించారు. కర్లపాలెం మండలానికి విడుదలైన ఎరువులు, పురుగుమందులు, దుకాణంలో ఉన్న నిల్వలను ఆయన పరిశీలించారు. 500 టన్నుల యూరియా అవసరం కాగా, 950 టన్నుల యూరియాను ప్రభుత్వం ఇచ్చిందన్నారు. రైతులకు అవసరమైనన్ని విత్తనాలు, యూరియా, డిఏపి సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఎక్కడైనా కృత్రిమ కొరత సృష్టించిన వారిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఖరీఫ్ సీజన్లో సమృద్ధిగా విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచామన్నారు.

**కొనుగోలు కేంద్రం పరిశీలన**

బ్లాక్ బర్లీ పొగాకును ప్రభుత్వం ప్రకటించిన మాదిరిగా రైతుల నుంచి కొనుగోలు చేస్తామని కలెక్టర్ వెంకట మురళి స్పష్టం చేశారు. తొలుత కర్లపాలెం నల్లమోతువారిపాలెంలోని ఎఫ్ సి ఐ గోదాములో ఏర్పాటుచేసిన పొగాకు కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని బ్లాక్ బర్లీ ని కొనుగోలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. బయ్యర్లు రైతుల పట్ల కఠినంగా వ్యవహరించరాదని, దయాహృదయం కలిగి ఉండాలని సూచించారు. రైతులకు నష్టం లేకుండా పొగాకు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందన్నారు.

మీరు విద్యార్థి దశలో ఎలా చదివారో... అలానే విద్యార్థులను ఇష్టంగా చదివించాలని కలెక్టర్ వెంకట మురళి చెప్పారు. యాజలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన పరిశీలించడంతోపాటు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు వండిన భోజనాన్ని ఆయన స్వయంగా తిని విద్యార్థులతో మాట్లాడారు. ఆ పాఠశాలలో 252 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తుండగా మధ్యాహ్న భోజన సమయంలో అక్కడకు చేరుకుని పరిశీలించారు. ప్రతిరోజు ఇలానే భోజనం పెడుతున్నారా, రుచిగా ఉంటుందా, నాణ్యతతోనే తయారు చేస్తున్నారా... అంటూ బాలికల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మీ సమస్యలు ఉంటే ఫిర్యాదు పెట్టెలో మీ అర్జీని వేయాలని విద్యార్థులకు సూచించారు. పాఠాలు బాగా చెబుతున్నారా మీకు అర్థమవుతుందా, మీకు అర్థమయ్యేలా విద్యా బోధన ఉంటుందా... అంటూ విద్యార్థినీలు ఎం రత్నశ్రీ, ధనలక్ష్మి నుంచి వివరాలు రాబట్టారు. తాగునీరు, మరుగుదొడ్లు తదితర సౌకర్యాలపై ఆరా తీశారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం అయ్యారు. మీరు బాగా చదివి ఉపాధ్యాయ వృత్తి లోకి ఎలా వచ్చారో అదే స్ఫూర్తితో విద్యార్థులను చదివించండి. విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించాలి, వారికి కెరియర్ గైడెన్స్ గురించి అవగాహన



కల్పించాలన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు మీరు బాటలు వేయాలని ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.

**రైతు ఉత్పత్తి సహకార సంఘం పరిశీలన**

ప్రజల ఆరోగ్యం దృష్ట్యా సేంద్రియ వ్యవసాయం సాగు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. రసాయన ఎరువులు, పురుగుమందులు వాడకాన్ని తగ్గించాలని కోరారు. రైతు ఉత్పత్తి సహకార సంఘం ఎరువుల కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఆ సంఘం పరిధిలో సభ్యులుగా ఉన్న రైతుల సంఖ్య, కేటాయించిన ఎరువులు, పురుగుమందులు, విత్తనాల వివరాలపై ఆయన ఆరా తీశారు. యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఎవరూ ఆందోళన చెందరాదన్నారు. ముందుగానే సాగునీరు విడుదలవుతున్నందున పంటల సాగుకు రైతులు సమాయత్తమవుతున్నారని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వ్యవసాయ శాఖ మార్క్ ఫెడ్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. యూరియా అందుబాటులో



ఉన్న విషయాన్ని రైతులకు తెలిసేలా అన్ని గ్రామాలలో ప్రచారం చేయాలన్నారు. ఖరీఫ్ సీజన్ లో రైతులకు అవసరం మేరకు ఎరువులు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు.

**స్వామిత్వ సర్వే సరిగా చేయండి**

స్వామిత్వ సర్వే పక్కాగా చేయాలని కలెక్టర్ తెలిపారు. కర్లపాలెం మండలం దుండివారిపాలెం గ్రామంలో స్వామిత్వ సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు. జిల్లావ్యాప్తంగా 211 గ్రామాలలో సర్వే జరుగుతుండగా సాంకేతిక యంత్రాల అవసరతను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే సర్వే సిబ్బంది పనితీరు సరిగా లేదన్నారు. డ్రోన్ ద్వారా చేసిన సర్వే, మ్యాపింగ్ ప్రక్రియకు



క్షేత్రస్థాయిలో నిర్వహించే సర్వేకు స్వల్ప తేడా ఉండడంపై ఆరా తీశారు. సాంకేతిక సమస్యలు, తేడాలు ఉండరాదని హెచ్చరించారు. అధికారులలో సమన్వయం కొరవడటంతో సర్వే జరుగుతున్నప్పటికీ సాంకేతిక సమస్యలు వస్తున్నాయని అసహనం వ్యక్తం చేశారు. వాటిని పరిష్కరించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో సర్వే సిబ్బందికి శిక్షణ ఇవ్వాలన్నారు. అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని ఆదేశించారు. భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం గాకుండా చూడాలని హెచ్చరించారు.

**అంగన్వాడీ కేంద్రం పని తీరుపై అసహనం**

అంగన్వాడి కేంద్రంలో ఆటపాటలతో విద్య బోధన జరగాలని కలెక్టర్ వెంకట మురళి సూచించారు. కర్లపాలెం మండలం కర్లపాలెం ఎంఎన్ రాజుపాలెంలోని కోడ్ నెంబర్-128 అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రీ స్కూల్ నిర్వహణపై ఆరా తీశారు. ఆరేళ్ల లోపు చిన్నారులకు పౌష్టిక ఆహారం పంపిణీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల ఆరోగ్య పరిస్థితి, ఎదుగుదల గురించి వివరాలు అడిగారు. అంగన్వాడి కార్యకర్త, ఆయాలతోనూ ఆయన మాట్లాడారు. ఆట పాటలతో ఎలా విద్యా బోధన అందిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కార్యకర్త అడిగిన ప్రశ్నలకు చిన్నారులు సరిగా స్పందించకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. చిత్తశుద్ధితో పనిచేయాలని, చిన్నారులకు ఆటపాటలతో విద్యా బోధన చేయాలని హెచ్చరించారు.ఆయన వెంట ఆర్డిఓ పి గ్లోరియా, వ్యవసాయ శాఖ ఏడి అన్నపూర్ణ, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ రావు, మార్క్ ఫెడ్ ఏడి కరుణశ్రీ, మహిళ శిశు సంక్షేమ శాఖ పిడి రాధా మాధవి, తదితరులు ఉన్నారు.

# అక్రిడిటేషన్ జీఓలో మార్పులు చేయాలి

## ఐ అండ్ పిఆర్ఓ అధికారులకు ఏపీడబ్ల్యూజెఎఫ్ ఆధ్వర్యంలో వినతి

రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన అక్రిడిటేషన్ జీఓలో మార్పులు చేయాలనీ కోరుతూ ఐఅండ్ పిఆర్ఓ అధికారులకు ఏపీడబ్ల్యూజెఎఫ్ ఆధ్వర్యంలో నాయకులు మంగళవారం వినతి పత్రం అందజేశారు. విజయ వాడలోని బస్సు భవన్ లో సమాచార శాఖ ఆడిషనల్ డైరెక్టర్ స్వర్ణలత, జెడీ కిరణ్ కుమార్ లకు ఏపీడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్. వెంకట్రావు, జి. ఆంజనేయులు నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రిడిటేషన్ జారీ చేసే రాష్ట్ర, జిల్లా కమిటీల్లో మహిళలకు కూడా అవకాశం కల్పించాలని కోరారు. చిన్న పత్రికల నుంచి ప్రాతినిధ్యం కల్పించడంపై సంతోషం వ్యక్తం చేశారు. 2016 నుంచి పత్రికల ఎంప్యానల్ పక్రియను నిలిపివేశారని, ఆ సమస్యను పరిష్కరం చేస్తే ఆ పత్రికల్లో పని చేసే వారికీ కూడా అక్రిడిటేషన్ పొందే అవకాశం ఉంటుందనీ, ఆ దిశగా అధికారులు కృషి చేయాలనీ కోరారు. చిన్న పత్రికలకు అక్రిడిటేషన్ జారీ చేసే విషయం పై స్పష్టత ఇవ్వాలని కోరారు. అక్రిడిటేషన్ జారీలో విద్యార్హత విధానం తీసివేసి అనుభవాన్ని పరిగణలోకి తీసుకోవాలని కోరారు.



# గణపతి నవరాత్రోత్సవాలు సంతోషంగా జరుపుకోవాలి

- -విఘ్నేశ్వరుడు శుభారంభాలకు సంకేతం
- -ఉత్సవాలను రాజకీయాలకతీతంగా జరపాలి
- -శాంతియుతంగా భక్తి భావంతో నిర్వహించాలి
- -ప్రగతి సారధిసీఎం చంద్రబాబు సారధ్యంలో అభివృద్ధి సంక్షేమం
- -ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు,ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు




రాయల్ జర్నలిజం మార్టూరు,ఆగస్టు 26 : విజయ గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రజలందరూ ఐక్యమత్యంతో ఆనందంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. తెలుగు ప్రజలకు ఆయన వినాయక చతుర్థి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరిసేలా ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలతో నవరాత్రోత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. విఘ్నేశ్వరుడు శుభారంభాలకు సంకేతం, విజయానికి ప్రతీక అని గణపతి ఆశీస్సులతో ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలన్నారు. సమాజంలో ఐక్యత, సౌభ్రాత్రుత్వం, సమగ్ర అభివృద్ధి నెలకొనేలా ఈ పండుగ తోడ్పడాలన్నారు. గణేష్ ని ఆశీస్సులతో అందరి జీవితాల్లో ఆరోగ్యం, సంపదను నింపాలని ఆకాంక్షించారు. గణేష్ చతుర్థి సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మికతలకు ప్రతీక అన్నారు. ప్రతి వాడలో ప్రతి గడపలో ప్రతి వీధిలో పండుగ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలన్నారు. ప్రగతి సారధి ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తూ, ప్రజలకు సంక్షేమానికి బాటలు వేస్తుందన్నారు. ప్రతి రైతు, ప్రతి కూలీ, ప్రతి కుటుంబం సంతోషంగా జీవించేలా ప్రభుత్వం అద్భుత రూపకల్పనలతో అభివృద్ధి దిశగా కృషి చేస్తోందన్నారు.పర్యావరణ పరిరక్షణ కోసం గణపతి నిమజ్జనాన్ని పర్యావరణహితంగా జరుపుకోవాలన్నారు. భవిష్యత్ తరాలకు పచ్చని వాతావరణాన్ని అందించటం మనందరి బాధ్యత అని ఎమ్మెల్యే ఏలూరి పిలుపునిచ్చారు. ప్రజలు సంతోషం, శాంతి, అభివృద్ధి, ఐశ్వర్యాలతో నిండిన కొత్త ఆరంభాలు సాధించాలని, విఘ్నేశ్వరుడు అందరికీ శక్తి, ధైర్యం ప్రసాదించాలని వేడుకున్నారు.వినాయక చవితి వేడుకలను రాజకీయాలకతీతంగా భక్తి భావంతో ఐక్యతతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు.గణనాథుడి ఆశీస్సులతో రాష్ట్రం అభివృద్ధిలో అగ్రగామిగా నిలవాలని కోరుకుంటున్నానని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.

# ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళా పక్షపాతి: ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

నందిగామ ఆగస్టు 26 ప వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డు నందు మంగళవారం నాడు స్త్రీ శక్తి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తెదేపా అంగన్వాడీ, డ్వాక్రా సంఘ రాష్ట్ర అధ్యక్షులు ఆచంట సునీత గారు, నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రమణ్యం బోస్,ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హాజరయ్యారు.మొదటగా స్త్రీ%-%శిశు సంక్షేమశాఖ వారు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గారు పరిశీలించి, అక్కడి మహిళలతో పరస్పర చర్చలు జరిపారు.అనంతరం మాట్లాడిన తంగిరాల సౌమ్య రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుమహిళా పక్షపాతి అని వివరించారు. వైసీపీ పాలనలో జగన్మోహన్ రెడ్డి గారు 1000 రూపాయల పెన్షన్ పెంచడానికి ఐదేళ్లు సమయం తీసుకున్నప్పటికీ, చంద్రన్న కూటమి ప్రభుత్వం ఏర్పడగానే ఒకేసారి 1000 రూపాయలు పెంచారని గుర్తుచేశారు.అలాగే “తల్లికి వందనం” పథకం ద్వారా కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే వారందరికీ 15,000 రూపాయలు లభించేలా చేసిన ఘనత చంద్రబాబు నాయుడు దని పేర్కొన్నారు. ఒక మైనారిటీ కుటుంబానికి చెందిన 14 మంది పిల్లలందరికీ తల్లికి వందనం




పథకం ద్వారా సహాయం అందిందని ఉదాహరణగా చెప్పారు.డ్వాక్రా వ్యవస్థ ద్వారా కోటి మంది మహిళలకు శక్తివంతమైన వేదికను అందించిందీ, సూపర్ సిక్స్ పథకాల ద్వారా సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమానంగా ముందుకు తీసుకువెళ్తున్నారని విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నా, చంద్రబాబు నాయుడు అభివృద్ధిని, సంక్షేమాన్ని జోడెడ్లుగా నడిపిస్తున్నారని కొనియాడారు. అలాగే మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేసిన విషయం గుర్తుచేశారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ , రాష్ట్ర ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం మహిళలతో కలిసి ఫోటో సెషన్‌లో పాల్గొని వారిని అభినందించారు.నందిగామ పట్టణంలో జరిగిన ఈ స్త్రీ శక్తి కార్యక్రమం మహిళా శక్తి ప్రతిభను ప్రతిబింబించడమే కాకుండా, ప్రభుత్వ సంక్షేమ పథకాల విజయాన్ని కూడా చాటిచెప్పింది. స్త్రీ శక్తి కార్యక్రమములో చిన్నారుల నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది అలానే కళాశాల విద్యార్థినులు కూటమి ప్రభుత్వం తల్లికి వందనం అమలు చేస్తున్న విధానాన్ని కొనియాడారు. మొత్తం కార్యక్రమంలో సభ ప్రాగణంలో ఏర్పాటు చేసిన ఉచిత బస్సు మరియు గ్యాస్ సిలిండర్ సూపర్ సిక్స్ హామీల నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో లాల్ బహుదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు, కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మండల కృష్ణకుమారి, వివిధ హోదాల చైర్మన్లు, వైస్ చైర్మన్లు,విద్యార్థినులు,మహిళలు, క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలు, కూటమి నేతలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జీజీహెచ్ అభివృద్ధికి ఎమ్మెల్యే నసీర్ ముందడుగు

- రోగులకు మెరుగైన సేవలందించే దిశగా ప్రయత్నాలు
- వైద్య శాఖ మంత్రిని కలిసి విన్నవించిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే
- వైద్య పరికరాలు, సిబ్బంది నియామకం, బడ్జెట్ కేటాయింపులకు వినతి
- రోగుల సేవలకు తప్పనిసరి అని పేరొన్న నసీర్
- సానుకూలంగా స్పందించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

గుంటూరు,ఆగస్టు 26 : రాష్ట్రానికే తలమానికమైన గుంటూరు ప్రభుత్వాస్పత్రి సమగ్ర అభివృద్ధి కోసం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారు. పేద రోగులకు సంజీవనిగా ఉన్న ఈ ఆస్పత్రిలో వైద్య సదుపాయాల మెరుగుదల కోసం ఇప్పటికే అనేక సార్లు వైద్య శాఖ మంత్రితోపాటు వైద్య శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీని కలిసి ఎమ్మెల్యే నసీర్.. మంగళవారం సెక్రటేరియట్ లో మరోసారి మంత్రి సత్యకుమార్ కు వినతిపత్రం అందించారు. రాష్ట్రంలో పేద రోగులకు అత్యంత కీలకమైన వైద్య సేవలందిస్తోన్న గుంటూరు ప్రభుత్వాస్పత్రికి ఇప్పటి వరకు సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో మంత్రి సత్యకుమార్ అందిస్తోన్న సహకారానికి ధన్యవాదాలు తెలిపారు. అయితే కూటమి ప్రభుత్వం



అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ వైద్యశాలలను బలోపేతం చేస్తూ తీసుకున్న నిర్ణయాలతో జీజీహెచ్ లో రోగులకు కార్పొరేట్ వైద్యాన్ని చేరువ చేస్తున్నామని వివరించారు. ఈ క్రమంలో మార్కాపురం పీడియాట్రిక్ సర్జరీ సెంటర్ లో హెచ్ డీ ల్యాప్‌టాప్ సెట్, లాపరోస్కోపిక్ ఇన్‌స్ట్రుమెంట్ సెట్, మదనపల్లె జీజీహెచ్ లోని పిల్లల శస్త్రచికిత్స నిపుణులు లేనందున అక్కడ హెచ్ డీ ల్యాప్ సెట్‌లు నిరుపయోగంగా ఉన్నాయని, వీటిని జీజీహెచ్ కు తరలించాలని కోరారు. నెల్లూరులో 80 సిరంజి పంపులు ఉపయోగంలో లేవని, వీటిలో 50 గుంటూరు జీజీహెచ్ కు అందించాలని విన్నవించారు. కార్డియాక్ డయాగ్నస్టిక్ సేవల బలోపేతానికి ఆప్టికల్ కోహరెన్స్ టోమోగ్రఫీ , ఫ్రాక్షనల్ ఫ్లో రిజర్వ్ పరికరాలు అవసరమని తెలిపారు. ట్రామా కేర్ సేవలను వేగవంతం చేయడానికి డెక్కన్ కంపెనీ ఆర్థో ట్రామా బ్లాక్ పరికరాల సేకరణ వేగవంతం చేయాలని కోరారు. ఆస్పత్రిలో అత్యవసర మరమ్మతులు, నిర్వహణ పనుల కోసం ?4.5 కోట్ల నిర్వహణ బడ్జెట్‌ను విడుదల చేయాలని విన్నవించారు. జీజీహెచ్ లో రోగులకు సేవలంది ంచేందుకు FNO/MNO 120 పోస్టులు అవసరమని, వీటిలో 62 మంది సభ్యులకు ఆమోదం ఫైలు సెక్రటేరియట్ స్థాయిలో పెండింగ్‌లో ఉందని తెలిపారు. మరో అనస్థీషియా యూనిట్ అవసరమని, ప్రతి యూనిట్‌లో 1 ప్రొఫెసర్, 5 అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఖాళీగా ఉన్నాయని వివరించారు. ఈ సౌకర్యాల కల్పన ద్వారా జీజీహెచ్ లో మరింత వైద్య సేవలందించవచ్చని విన్నవించారు. ఎమ్మెల్యే నసీర్ విన్నవించిన అంశాలపై మంత్రి సత్యకుమార్ యాదవ్ సానుకూలంగా స్పందిస్తూ త్వరలో జీజీహెచ్ కు తగిన సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

# పంట నష్టపోయిన రైతులను పరామర్శించిన ఎమ్మెల్యే రాధాకృష్ణ

**తణుకు 26 ఆగస్టు )**

పశ్చిమగోదావరి జిల్లా తణుకు నియోజకవర్గం ఇరగవరం మండలం పర్యటించిన తణుకు టిడిపి ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ భరోసా ఇచ్చారు. తణుకు నియోజకవర్గంలోని తణుకు, ఇరగవరం, అత్తిలి మండలాల పరిధిలో ముంపునకు గురైన వరి చేలను పరిశీలించిన అనంతరం రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడుతూ తణుకు నియోజవర్గంలో మొత్తం 300 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని వ్యవసాయ అధికారులు నివేదిక ఇచ్చినట్లు చెప్పారు. దీనికి సంబంధించి ఇప్పటికే మంత్రి అచ్చెంనాయుడుతో పాటు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్లతో మాట్లాడి రైతులకు అన్ని రకాలుగా సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఎమ్మెల్యే వెంట పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కిడ్నీ బాధితుడికి వైద్య ఖర్చులకు నగదు అందజేత



రాయల్ జర్నలిజం (బాపట్ల) ఆగష్టు 25 :ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం కోసం ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఎల్లప్పుడు ముందుంటుందని ఆర్గనైజేషన్ కార్యదర్శి బత్తుల సురేష్ అన్నారు. కిడ్నీ వ్యాధితో బాధపడుతూ వైద్యం చేయించుకోవడానికి కూడా సరైన ఆర్థిక స్తోమత లేని బాపట్ల మండలం మరుప్రోలు వారి పాలెం కు చెందిన కిడ్నీ బాధితుడు విజయ్ కు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రూ 5000 ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి బత్తుల సురేష్ మాట్లాడుతూ కిడ్నీ వ్యాధితో బాధపడుతూ కుటుంబ పోషణకు కూడా భారంగా మారిన మహేష్ కు దాతలు ముందుకు వచ్చి మెరుగైన వైద్యం చేయించుకోవడం కోసం ఆర్థిక సహాయం అందించాలన్నారు. కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్న బాధితుడికి ప్రభుత్వం కార్పొరేట్ వైద్యశాలలో మెరుగైన వైద్యం అందించడంతో పాటు అతని కుటుంబ పోషణకు కావాల్సిన సదుపాయాలను ప్రభుత్వం కల్పించాలన్నారు. తమ వంతుగా తమ సభ్యుల సహాయ సహకారాలతో కొంత ఆర్థిక సహాయం అందించామని ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి బాధితులని ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, అధ్యక్షుడు బంద్రెడ్డి గోపి, కోశాధికారి జోగి సువర్ణరాజు, మద్దిబోయిన గోపి, బంద్రెడ్డి అంకమ్మరావు, షేక్ సుభాని, రెయిన్ బో చంద్రశేఖర్, బొగ్గవరపు శివ, రాజా రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకుని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

రాయల్ జర్నలిజం (బాపట్ల) ఆగష్టు 25 :మట్టి వినాయకుని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అని భారతీయ జనతా పార్టీ బాపట్ల పట్టణ అధ్యక్షులు బాల నారాయణ అన్నారు. వినాయక చవితిని పురస్కరించుకొని బాపట్ల పట్టణ అధ్యక్షులు బాల నారాయణ ఆధ్వర్యంలో మంగళవారం బాపట్ల పట్టణంలోని విజయలక్ష్మి పురం సత్యనారాయణ స్వామి దేవస్థానం నందు, శ్రీ సాయిబాబా గుడి వద్ద, రైలు పేట లోని మట్టి వినాయక విగ్రహాల ను పంపిణీ చేశారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజ్ఞానులకు అధిపతి ఆదిదేవుడు గణపతిని పూజించడం వలన ఎంతో మేలు జరుగుతుందని, సుఖసంతోషాలతో ఉంటారని, పర్యావరణాన్ని కాపాడేందుకు మట్టి విగ్రహాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలను అందించి పర్యావరణ పరిరక్షణ బాధ్యత మనందరిపై ఉందని పలు సూచనలు అందించారు. నేటి నుండి తొమ్మిది రోజుల చవితిని వేడుకలకు భక్తులు ఏర్పాట్లను పూర్తి చేసుకున్నారు. కార్యక్రమంలో భాగంగా సుమారు 500 మట్టి విగ్రహాలను ఆయన భక్తులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులు కిరణ్ కుమార్, జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు సాయి, నాగరాజు, రమ్య తదితరులు పాల్గొన్నారు.........అఖండ ఫౌండేషన్ ఆధ్వర్యంలో :బాపట్ల పట్టణంలోని అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్ ఆధ్వర్యంలో వినాయక చవితి శుభ దినం సందర్భంగా భక్తులకు ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలు మంగళవారం క్లాక్ టవర్ సెంటర్ మహాలక్ష్మి చెట్టు దగ్గర పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విన్నకోట సురేష్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవడానికి మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను పూజించడం మన సంప్రదాయం, దానిని మనం తూచా తప్పకుండా గౌరవించడం మన విధి విధానం. మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను పూజించడం ద్వారా స్వామి వారి కృప కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు న్నారన్నారు.. జిల్లా మాజీ ఎమ్మెల్సీ, భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ ఆధ్వర్యంలో :మట్టి వినాయక ప్రతిమలను పూజించడం ద్వారా పర్యావరణానికి కూడా ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉంటుందని గురుస్వామి సుబ్బారావు



అన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ ఎమ్మెల్సీ, భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ ఆధ్వర్యంలో స్థానిక గడియార స్తంభం వద్ద ఉన్న అమ్మవారి చెట్టు వద్ద ఐదువేల మట్టి విఘ్నేశ్వరుల విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గురుస్వామి మాట్లాడుతూ వినాయక చవితి అంటే ఎంతో సంతోషంగా కుటుంబ సభ్యులతో జరుపుకునే పండుగని ఇటువంటి పండగను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ మట్టి ప్రతిమలను పూజించి గంగమ్మ ఒడిలో చేర్చాలన్నారు. మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని ఎంతో ఘనవిజయంగా నిర్వహిస్తున్నామని ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ఎల్లవేళలా సతీష్ కుటుంబం పై ఉండాలని ఆయన కోరారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

# మాజీ సైనికుడు ఎనుముల వెంకటేశ్వరరావు పార్థివ దేహానికి ఘన నివాళులు

## రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు




రాయల్ జర్నలిజం (బాపట్ల) ఆగష్టు 25 :బాపట్ల జిల్లా నందిరాజు తోట గ్రామంలో స్వర్గస్తులైన ఎనుముల వెంకటేశ్వరరావు పార్థీవ దేహం పై మాజీ సైనికుల తో కలిసి మువ్వన్నెల జాతీయ జెండాను కప్పి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించి గౌరవ వందనం చేస్తున్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. స్వర్గీయ మాజీ సైనికులు వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియ జేసి, ఎలాంటి అవసరం ఉన్నా సంప్రదిస్తే అన్ని వేళలా అండగా ఉంటాము అని భరోసా ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర. నివాళులు



అర్పించిన వారిలో బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి, ఉపాధ్యక్షులు చలికొండ వెంకట కృష్ణా రావు, జనరల్ సెక్రటరీ షేక్ మొహినుద్దీన్, జాయింట్ సెక్రటరీ పీటా సారధి, రాష్ట్ర కమిటి గౌరవ సలహాదారులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు ఎం ఏడుకొండపరావు, కె ఆంజనేయులు, పసుపులేటి ప్రసాద్, డి వెంకటేశ్వర్లు, రుక్మధర రావు, బాలా వెంకట కృష్ణా రెడ్డి, బోలగాని శ్రీనివాసరావు మొదలగు వారు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ కు అందరూ కృషి చేయాలి




రాయల్ జర్నలిజం (బాపట్ల) ఆగష్టు 25 :ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఒంగోలు వారి ఆధ్వర్యంలో మంగళవారం బాపట్ల పాత బస్టాండ్ వద్ద మున్సిపల్ కమిషనర్ జి. రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా మట్టి వినాయక విగ్రహాల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కు అందరూ కృషి చేయాలన్నారు.వినాయక చవితి పర్వదినం సందర్భంగా రసాయనాలతో తయారు చేసే వినాయక ప్రతిమలు వాడకంతో జల కాలుష్యం పెరిగిపోయి పర్యావరణం దెబ్బతింటుందని, దానికి బదులుగా ఎకో ఫ్రెండ్లీ వినాయక విగ్రహాలను ఉపయోగించాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలని తెలుపుతూ ప్రజలకు మట్టి ప్రతిమలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అసిస్టెంట్ ఇంజనీర్ వై.భాస్కర్ వర్మ, ప్రొటెక్ట్ ఎన్జీవో మెంబర్ చంద్రారెడ్డి, నారాయణ భట్టు, ఇతర స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజలందరూ కూడా స్వచ్ఛందంగా ప్లాస్టిక్ ను నిషేధించాలి




రాయల్ జర్నలిజం (బాపట్ల) ఆగష్టు 25 : బాపట్ల పురపాలక సంఘం కార్యాలయం నందు ప్లాస్టిక్ నిషేధం లో భాగంగా మంగళవారం, సహృదయ ఫౌండేషన్ వారు ప్రజలకు ఉచితంగా బ్యాగులు తయారు చేసి కమిషనర్ జి. రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సకల కోటి మానవాళికి ప్లాస్టిక్ వల్ల అనేక నష్టాలు వాటిల్లుతుందని ఈ ప్లాస్టిక్ వలన అనేక దుష్పరిణామాలను మనమే ఎదుర్కోవాల్సి వస్తుందని, ప్రమాదకరమైన క్యాన్సర్ లాంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున దయచేసి ప్రజలందరూ కూడా స్వచ్ఛందంగా ప్లాస్టిక్ ను నిషేధించి వినాయక చవితి గణనాధుని సాక్షిగా ప్రతిజ్ఞ బూనాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ ఎస్. ఎస్.అర్. కృష్ణా రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ సి హెచ్. కరుణా ,బి.బాబు నాగేంద్ర, ,రిటైర్డ్ మున్సిపల్ కమిషనర్ ఈ రామ శర్మ, మోహన్, వల్లి, కృష్ణప్రియ,కాళిదాసు ,మామిడి రాజశేఖర్ పాల్గొన్నారు.

# రూ.10 ఆశ చూపి రూ. 6 లక్షలు కొట్టేశారు.. ఏం తెలివిరా బాబూ..!




హైదరాబాద్: సైబర్ నేరగాళ్లు ఈజీ మనీ కోసం కొత్త మార్గాలను ఎంచుకుంటున్నారు. పాతబస్తీకి చెందిన పూజారిని ఆర్మీ అధికారి పేరుతో మోసం చేశారు. రూ.10 ఆశ చూపి.. పూజల పేరుతో ఫోన్‌పే, గూగుల్ పే ద్వారా రూ.6 లక్షలు కాజేశారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఈజీ మనీకి అలవాటుపడిన సైబర్ కేటుగాళ్లు రోజుకో తరహా వేషాలతో మోసాలకు పాల్పడుతున్నారు. అమాయకులను టార్గెట్‌గా చేసుకొని వారి అత్యాశను పెట్టుబడిగా పెట్టి బురిడీ కొట్టిస్తున్నారు. మొన్నటి వరకు లక్కీ డ్రాలు, ఖరీదైన గిఫ్టులు, ఈ కేవైసీలు అంటూ మోసాలకు పాల్పడ్డారు. తాజాగా సైబర్ నేరస్థులు మరో మందుడుగు వేసి ఫోన్ పే, గూగుల్ పే వంటి యాప్‌ల ద్వారా మోసాలు చేస్తున్నారు. తాజాగా.. హైదరాబాద్ పాతబస్తీకి చెందిన ఓ పూజరిని పూజల పేరుతో మోసం చేసారు. రూ10 ఆశ చూపించి రూ. 6 లక్షలు కొట్టేశారు. పాతబస్తీ పురానాపూల్‌కు చెందిన ఓ పూజారికి ఆర్మీ అధికారిగా ఓ సైబర్ కేటుగాడు ఫోన్ చేసి పరిచయం చేసుకున్నాడు. 'మా కర్నల్ ఆరోగ్యం బాగోలేదు. ఆయన కోలుకోవడానికి 21 మంది పండితులతో 11 రోజులపాటు ప్రత్యేక పూజలు చేయాలి. దానికి మీరు సహకరించాలి' అని చెప్పి నమ్మించాడు. అందుకు రూ.6 లక్షలు ఇస్తామని చెప్పారు. ముందుగా అడ్వాన్స్‌గా రూ.3 లక్షలు ఇస్తామని.. తర్వాత మిగతా మొత్తం చెల్లిస్తామని చెప్పాడు. నమ్మకం కలిగించడానికి తొలుత రూ.10 ఫోన్‌పే ద్వారా పంపించాడు. వెంటనే మరో నంబర్‌కి వీడియో కాల్ చేసి ఆర్మీ యూనిఫాం వేసుకున్న వ్యక్తి కనిపించాడు. ఇదే పూజారికి నమ్మకం పెరగడానికి కారణమైంది. ఆపై 'డబ్బు ట్రాన్స్‌ఫర్ అవుతోంది, మీరు యాప్ ఓపెన్ చేయండి' అంటూ పూజారిని ఫోన్‌పే, గూగుల్‌పే యాప్‌లు ఓపెన్ చేయించుకొని డెబిట్ కార్డు నంబర్, పిన్ నంబర్లను తెలుసుకున్నాడు. ఆ తర్వాత విడతలవారీగా మొత్తం రూ.5,99,999 పూజారి ఖాతా నుంచి బదిలీ చేయించుకున్నారు. ఆ మరుక్షణే కాల్ కట్ కావటం, డబ్బు లావాదేవీలు జరగకపోవడంతో పూజారి తాను మోసపోయానని గుర్తించాడు. వెంటనే సీసీఎస్ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. ఆర్మీ, పోలీస్, బ్యాంకు అధికారులు ఎప్పుడూ ఫోన్ ద్వారా పిన్ నంబర్లు, ఓటీపీ అడగరని స్పష్టం చేశారు. అనుమానాస్పద కాల్స్ లేదా మెసేజ్‌లు వస్తే వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ లేదా cybercrime.gov.in వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# దొంగగా మారిన పోలీసు.. బావమరిదితో కలిసి



అమరావతి : ప్రజల ఆస్తి, ప్రాణాలు కాపాడటం కోసం పోలీసు డిపార్ట్‌మెంట్‌లోకి వచ్చిన ఓ వ్యక్తి దొంగగా మారాడు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న అతడు, తన బావమరిది నాగసాయితో కలిసి దొంగతనాలకు పాల్పడసాగాడు. తాజాగా సింహపురి ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తున్న ప్రియాంక అనే యువతి ఐఫోన్ 15 దొంగతనానికి గురవడంతో.. ఈ దొంగ కానిస్టేబుల్ బాగోతం వెలుగులోకి వచ్చింది. ప్రస్తుతం ఇతడిని రిమాండ్‌కు తరలించారు. పూర్తి వివరాలు మీ కోసం ఇక్కడ..నిరుద్యోగులు, పని పాటా లేని వారు దొంగతనాలు చేస్తున్నారంటే ఓ అర్థం ఉంటుంది. కానీ ఇప్పుడు మనం చెప్పుకోబోయే వ్యక్తి ప్రజలకు కాపు కాసే పోలీసు శాఖలో కొలువు చేస్తున్నాడు. ప్రజా సొత్తును రక్షించాల్సిన ఆ వ్యక్తే.. దొంగగా మారి.. చోరీలకు పాల్పడసాగాడు. ఈ పనిలో తన బావమరిదిని భాగస్వామిగా చేసుకున్నాడు. బావ, బావ మరిది ఇద్దరు కలిసి గత కొన్నాళ్లుగా దొంగతనాలకు పాల్పడుతూ.. అలా దోచుకున్న డబ్బులతో జల్సాలు చేయసాగారు. ఈ క్రమంలో ఓ యువతి ఇచ్చిన సమాచారంతో ఈ పోలీసు దొంగ గురించి వెలుగులోకి వచ్చింది. ఆ వివరాలు..జల్సాలకు అలవాటు పడ్డ ఓ పోలీసు కానిస్టేబుల్ తన బావమరిదితో కలిసి దొంగతనాలకు పాల్పడసాగాడు. ఈక్రమంలో తాజాగా రైల్వే పోలీసులు ఇతడి గుట్టు రట్టు చేశారు. ఖమ్మం పోలీసు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్, మణికొండకు చెందిన ప్రియాంక అనే మహిళ ఐఫోన్ 15 మూడు రోజుల క్రితం అనగా శనివారం నాడు దొంగతనానికి గురైంది. విజయవాడ వెళ్లడం కోసం ఆమె సింహపురి ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణం చేస్తుండగా.. ప్రియాంక ఐఫోన్ చోరీకి గురైంది. దీని గురించి ఆమె డోర్నకల్ రైల్వే పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈక్రమంలో తన మొబైల్ చోరీకి గురైన నాడు.. తాను ప్రయాణం చేస్తున్న బోగీలో అనుమానాస్పదంగా తచ్చాడిన ఇద్దరు వ్యక్తుల గురించి పోలీసులకు తెలిపింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రియాంక ఇచ్చిన సమాచారం ఆధారంగా విచారణ ప్రారంభించారు. శనివారం నాడు ప్రియాంక ప్రయాణిస్తున్న బోగీలో ఉన్న ప్రయాణికుల గురించి దర్యాప్తు చేయసాగారు. ఈక్రమంలో అనుమానితులుగా భావించిన ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. వీరిని విచారించగా ప్రియాంక ఐఫోన్ తామే దొంగతనం చేసినట్లు అంగీకరించారు. ఇక నిందితుల వివరాలు ఆరా తీయగా.. వీరిలో ఒకరు పోలీసు కానిస్టేబుల్ అని తెలిసింది. ఫోన్ దొంగతనం చేసిన వారిలో ఓ వ్యక్తి రాచకొండ కమిషనరేట్ పరిధిలో కానిస్టేబుల్‌గా పని చేస్తున్న యరమడి రవీందర్ అని తెలిసింది. గతంలో ఇతడు సికింద్రాబాద్ జీఆర్పీలో విధులు నిర్వర్తించాడు. సికింద్రాబాద్ జీఆర్పీలో పని చేస్తున్నప్పటి నుంచే అతడు జల్సాలకు అలవాటు పడ్డాడు. జీతం డబ్బులు సరిపోకపోవడంతో ఖర్చుల కోసం దొంగతనాలకు అలవాటు పడ్డాడు. ఇక ఈ పనిలో భాగస్వామిగా తన బావమరిది మేకల నాగసాయిని కలుపుకున్నాడు. ఇద్దరూ కలిసి దొంగతనాలు చేస్తూ.. జల్సాలు చేయసాగారు. నిందితులిద్దరిని సోమవారం నాడు అరెస్ట్ చేసిన పోలీసులు రిమాండ్ నిమత్తం కాజీపేట రైల్వే కోర్టుకు పంపారు.

# కుక్కలు ఎంగిలి చేసిన ఆహారం తిన్నామా.. వివాహిత అనుమానం, తీవ్ర విషాదం




హైదరాబాద్: మహబూబ్‌నగర్‌లో అత్యంత విషాదకరమైన సంఘటన ఒకటి వెలుగు చూసింది. ఓ వివాహిత తాను ఆత్మహత్య చేసుకోవడమే కాక.. ముక్కుపచ్చలారని బిడ్డను కూడా చంపేసింది. ఈ దారుణానికి కారణం కుక్క ఎంగిలి చేసిన ఆహారం తిన్నామా అనే అనుమానం. దీనిపై భర్త ఆరోపణలతో ఆమె మనోవేదనకు గురైంది. చివరికి ఆ భయంతోనే దారుణానికి ఒడిగట్టింది. తాను చనిపోవడమే కాక బిడ్డను కూడా బలి తీసుకుంది. ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. అమానుష సంఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. తన ప్రాణాలు అడ్డేసి మరీ బిడ్డను కాపాడుకునే తల్లి.. దారుణానికి ఒడిగట్టింది. తాను ఆత్మహత్య చేసుకోవడమే కాక.. మూడేళ్ల చిన్నారిని కూడా హత్య చేసింది. అయితే సదరు మహిళ ఇంత కఠిన నిర్ణయం తీసుకోవడానికి కారణం.. ఆమె బుర్రలో తిరిగిన ఓ అనుమానం.. భర్త చేసిన ఓ ఆరోపణ. ఈ రెండు ఆమెని కుదురుగా ఉండనీయక.. తాను ఆత్మహత్య చేసుకోవడమే కాక బిడ్డను కూడా చంపే స్థితికి కారణమైంది. ఆ వివరాలు..రేబిస్ సోకిందనే అనుమానంతో.. ఓ వివాహిత ఆత్మహత్య చేసుకుంది. సదరు మహిళ తనతో పాటుగా మూడేళ్ల కుమార్తెని కూడా హత్య చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మహబూబ్‌నగర్ పట్టణం, కొత్తగంజ్ ప్రాంతంలో నరేష్, యశోద అనే దంపతులు నివాసం ఉండేవారు. వీరికి అనురాగ్, అక్షర అనే ఇద్దరు సంతానం ఉన్నారు. ఈ క్రమంలో కొన్ని రోజుల క్రితం యశోద తన ఇంటి ఆవరణలో పల్లీలు, డ్రైఫ్రూట్స్ ఆరబెట్టింది. అదే సమయంలో ఓ వీధికుక్క వచ్చి వాటిని ఎంగిలి చేసింది. ఏం పర్లేదనుకున్న యశోద వాటిని వంటల్లో వినియోగించింది. కుక్క ఎంగిలి చేసిన వాటిని వాడినప్పటి నుంచి ఇంట్లో అనారోగ్య సమస్యలు మొదలయ్యాయని భర్త నరేష్ ఆరోపించాడు. దీనిపై దంపతులిద్దరి మధ్య వాగ్వాదం కూడా జరిగినట్లు సమాచారం. అనారోగ్య సమస్యలు వెలుగు చూడటంతో.. కుటుంబ సభ్యులందరూ రేబిస్ టీకాలు వేయించుకున్నారు. అలానే ఇతర వైద్యం కూడా చేయించుకున్నారు. కానీ యశోద మనసులో రేబిస్ అనుమానం బలంగా నాటుకుపోయింది. తనకు రేబిస్ సోకిందేమో అన్న భయంతో సోమవారం నాడు ఆత్మహత్య చేసుకుంది. అలానే మూడేళ్ల కుమార్తెను కూడా హత్య చేసిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. భర్త ఉద్యోగానికి వెళ్లగానే ఇంట్లోకి వెళ్లిన యశోద ఆత్మహత్య చేసుకుంది. అయితే చనిపోవడానికి ముందు యశోద కుమారుడు లక్కీ, భర్త జాగ్రత్తగా ఉండాలని సూచిస్తూ గోడ, డోర్ల మీద రాసింది. ఉదయం ఉద్యోగానికి వెళ్లిన నరేష్ పది గంటల ప్రాంతంలో ఇంటికి కాల్ చేశాడు. కుమారుడు అనురాగ్ కాల్ లిఫ్ట్ చేసి.. తల్లి బెడ్రూమ్‌లోకి వెళ్లి బయటకు రావడం లేదని తెలిపాడు. దీంతో నరేష్ పక్కింటి వారికి ఫోన్ చేసి.. పరిస్థితి వివరించాడు. వారు వెంటనే నరేష్ ఇంటికి వెళ్లి చూడగా.. ఆమె బెడ్రూమ్‌లో ఆత్మహత్య చేసుకుని కనిపించింది. మరోవైపు వారి మూడేళ్ల కుమార్తె అక్షర కూడా అనుమానస్పద స్థితిలో మృతి చెందినట్లు కనిపించింది. విషయం తెలుసుకున్న నరేష్ వెంటనే ఇంటికి చేరుకున్నాడు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ.. 'నా భార్య యశోద తనకు, మా కుమార్తె అక్షర అనారోగ్యానికి కారణం రేబిస్ అని భావించింది. ఆ అనుమానం ఆమెలో బలంగా నాటుకుపోయింది. నాటు వైద్యం చేయించుకుందామని కోరడంతో సరే అన్నాను. నాటు వైద్యం మందులు కూడా వాడటం ప్రారంభించాము. నేను డ్యూటీకి వెళ్లాక.. యశోద అక్కడా, ఇక్కడా పసరు మందు కూడా తీసుకుంది. అయినా సరే ఆమెలో రేబిస్ అనుమానం తొలగిపోలేదు. దీని గురించి మానసికంగా బాధపడసాగింది' అని తెలిపాడు. 'రేబిస్ వ్యాధి గురించి తెలుసుకునేందుకు యూట్యూబ్‌లో కూడా చాలా వెతికింది. అలానే పిల్లలు జాగ్రత్త అని ఎన్నోసార్లు చెప్పింది. తనకు రేబిస్ సోకలేదని ఎంత నచ్చచెప్పినా ప్రయోజనం లేకపోయింది. చివరకు తాను, తనతో పాటు కుమార్తెను కూడా చంపేసిందని' ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

# విజయవాడ దుర్గమ్మ ఆలయంలో కొత్త రూల్ అమలు.. అలాగైతే దర్శనానికి కూడా అనుమతించరు

అమరావతి :విజయవాడ దుర్గమ్మ ఆలయానికి వెళ్లే భక్తులకు ఈవో శీనా నాయక్ కీలక సూచనలు చేశారు. ఈ నెల 27 నుంచి ఆలయంలో డ్రెస్ కోడ్ అమల్లోకి వస్తుందని, సంప్రదాయ దుస్తుల్లోనే భక్తులను అనుమతిస్తామని తెలిపారు. ఆలయ సిబ్బందికి కూడా డ్రెస్ కోడ్ తప్పనిసరి అని స్పష్టం చేశారు. అంతేకాకుండా, ఆలయ ప్రాంగణంలోకి మొబైల్ ఫోన్లను అనుమతించబోమని, సెప్టెంబర్ 7న చంద్ర గ్రహణం సందర్భంగా ఆలయాన్ని మూసివేస్తామని ఆయన పేర్కొన్నారు. విజయవాడ దుర్గమ్మ దర్శనానికి వెళ్లే భక్తులకు ముఖ్యమైన గమనిక. ఇకపై ఇంద్రకీలాద్రికి వచ్చే భక్తులకు కొత్త డ్రెస్‌కోడ్ అమల్లోకి రాబోతోందని ఈవో శీనా నాయక్ అధికారిక ప్రకటన చేశారు. భక్తులు సంప్రదాయ దుస్తుల్లో రావాల్సిందేనని.. ఒకవేళ అభ్యంతరకర దుస్తులలో వస్తే వారిని ఆలయంలోకి అనుమతి ఉండదన్నారు. భక్తులు మాత్రమే కాదు ఆలయ సిబ్బందికి డ్రెస్‌కోడ్ తప్పనిసరి చేశారు.. వారు కూడా సంప్రదాయ దుస్తు ధరించాల్సిందేనన్నారు. ఈ నెల 27 నుంచి డ్రెస్ కోడ్ అమల్లోకి వస్తుందన్నారు. మరోవైపు విజయవాడ దుర్గమ్మ ఆలయ ప్రాంగణంలోకి మొబైల్స్ కూడా అనుమతించరు. విధి నిర్వహణలో ఉండే సిబ్బంది మొబైల్స్ వాడటంపై నిషేధం విధించారు. భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించకపోవడంతో పాటుగా కొందరు అంతరాలయంలో వీడియోలు తీసి సోషల్ మీడియాలో వైరల్ చేసిన ఘటనలు ఉన్నాయట. ఈ క్రమంలో అధికారులు చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. అంతేకాదు ఆలయ సంప్రదాయాలను గౌరవించాలనే ఈ నిబంధనలు అమలు చేయలని నిర్ణయించారట. మరోవైపు ప్రోటోకాల్ దర్శనాలకు వచ్చే భక్తులు వారి మొబైల్స్‌ను ఆలయంలోని ఆఫీస్‌లో డిపాజిట్ చేయాలని సూచించారు. అంతేకాదు దుర్గమ్మ ఆలయంలో సిబ్బంది కచ్చితంగా ఐడీ కార్డులు ధరించాలని సూచించారు. స్కానింగ్ పాయింట్, టికెట్ కౌంటర్ దగ్గర తనిఖీలను ముమ్మరం చేశారు. కాబట్టి డ్రెస్ కోడ్, మొబైల్ తీసుకొచ్చేవారిపై నిఘా ఉంటుందని.. ఒకవేళ ఎవరైనా డ్రెస్ కోడ్ లేకుండా, మొబైల్ తీసుకుని వస్తే ఆలయంలోకి అనుమతి ఉండదని తెలిపారు అధికారులు. భక్తులు ఈ విషయాన్ని గమనించి తమకు సహకరించాలని కోరారు. పురుషులు అయితే దోవతి, పైజామా లాల్చీలు ధరించాల్సి ఉంటుంది. అదే మహిళలు చీర, చున్నీలతో కూడిన పంజాబీ డ్రస్సును అనుమతిస్తారు. చంద్ర గ్రహణం కారణంగా విజయవాడలోని దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం ఆలయాన్ని సెప్టెంబర్ 7న మధ్యాహ్నం 3.30 గంటల నుండి మూసివేయనున్నారు. దేవస్థానం ఈవో వి.కె.శీనానాయక్ ఈ విషయాన్ని తెలిపారు. గ్రహణం తరువాత, సెప్టెంబర్ 8న ఉదయం 8.30 గంటలకు తిరిగి దర్శనాలు ప్రారంభమవుతాయి. సెప్టెంబర్ 7న మధ్యాహ్నం 3.30 గంటలకు ఇంద్రకీలాద్రిపై ఉన్న ప్రధాన ఆలయం, ఉపాలయాలు మూసివేయబడతాయి. వైదిక కమిటీ కవాట బంధనం (తలుపులు మూసివేసే ప్రక్రియ) చేస్తుందని ఈవో తెలిపారు.



# ఏపీలో ఉచిత బస్సు పథకం.. తెరపైకి ఆ డిమాండ్ వచ్చేసింది.. తప్పదు మరి, వాళ్ల బాధను అర్థం చేసుకోవాలి

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో 'స్త్రీ శక్తి' పథకం విజయవంతంగా అమలవుతోంది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడంతో బస్సుల్లో రద్దీ పెరిగింది. ముఖ్యంగా పురుషులు, దివ్యాంగులు, వృద్ధులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదనపు బస్సులు నడపాలని పురుషులు కోరుతున్నారు. ఈ పథకంపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించి, మహిళలకు కృతజ్ఞతలు తెలిపారు. బస్సుల్లో ప్రయాణించే మహిళల సంఖ్య 40% నుండి 65%కి పెరిగిందని అధికారులు తెలిపారు. త్వరలో లైవ్ ట్రాకింగ్ విధానం తీసుకురానున్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో 'స్త్రీ శక్తి' పథకం కింద మహిళలకు ఉచిత బస్సు పథకం విజయవంతంగా అమలవుతోంది. ఈ పథకంతో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం సౌకర్యాన్ని మహిళలు బాగా ఉపయోగించుకుంటున్నారని అధికారులు చెబుతున్నారు. బస్సుల్లో ప్రయాణించే వారి సంఖ్య పెరిగిందట.. ఎంతమంది మహిళలు వచ్చినా ఇబ్బంది కలగకుండా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం జరిగిన సమీక్షలు ఆదేశించారు. 'స్త్రీ శక్తి' పథకం కింద 8,458 ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఉందట.. ఈ పథకం వల్ల బస్సుల్లో రద్దీ పెరిగిందట. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో మహిళలు ఏమో కానీ పురుషులకు మాత్రం కష్టాలు మొదలయ్యాయి. పాపం మహిళల దెబ్బకు బస్సుల్లో పురుషులకు సీట్లు ఉండటంలేదంటూ మొరపెట్టుకుంటున్నారు. ఉచిత బస్సు ప్రయాణం కోసం మహిళలు భారీగా పెద్దఎత్తున ఆర్టీసీ బస్సులు ఎక్కేస్తున్నారు. దీంతో ఆర్టీసీ బస్సు సర్వీసులు కిటకిటలాడుతున్నాయట. పలు జిల్లాల్లో ముఖ్యంగా పురుషులు, దివ్యాంగులు, వృద్ధులు, చిన్నారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారట.



అక్కడక్కడా తోపులాటలు కనిపిస్తున్నాయట.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయడం మంచి నిర్ణయమేనని.. కానీ పురుషులకు కూడా సీట్లు ఉంటే బావుంటుందనేది అభిప్రాయం. తమకు సీట్లు ఇవ్వడం లేదని పురుషులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారట.. కొన్ని బస్సు సర్వీసుల్లో కనీసం నిల్చొనేందుకు కూడా వీలుండడం లేదంటున్నారు. ముఖ్యంగా పల్లెటూర్లకు సంబంధించి ఆర్టీసీ బస్సుల్లో ఈ సమస్య ఎదురవుతోందని చెబుతున్నారు. ఉదాహరణకు విజయనగరం జిల్లాలో రైతులు వ్యవసాయ పనుల కోసం, అమ్మకాల కోసం, వ్యక్తిగత పనుల కోసం చాలామంది వస్తున్నారు. దీంతో సాయంత్రం వరకు కాంప్లెక్సులోనే ఉండాల్సి వస్తోందని ప్రయాణికులు అంటున్నారు. కొన్ని రోజులుగా మహిళా ప్రయాణికుల సంఖ్య పెరిగిందని.. దీంతో బస్సుల్లో సీట్లు దొరకడం కష్టంగా మారింది అంటున్నారు. కొన్ని పల్లెటూర్లకు ఒక్క బస్సే ఉంటోంది.. ఆ బస్సులో ఉచిత ప్రయాణం కోసం వచ్చిన మహిళలతో నిండిపోతోందంటున్నారు. అందుకే అదనపు సర్వీసులు నడపాలనే డిమాండ్ వినిపిస్తోంది. పురుషుల ఇబ్బందుల్ని కూడా గమనించి అదనపు సర్వీసులు నడపాలని డిమాండ్ చేస్తున్నారు. కొన్ని బస్సుల్లో సీట్లు లేకపోయినా పర్లేదు.. నిలబడి ప్రయాణం చేయాలన్నా ఖాళీ ఉండటం లేదంటున్నారు. పురుషుల బాధను అర్థం చేసుకుని అదనంగా సర్వీసులు అందుబాటులోకి తేవాలని కోరుతున్నారు. "స్త్రీ శక్తి" పథకం అమలుపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్షించారు. బస్సుల్లో సీట్ల కోసం ప్రయాణికులకు ఇబ్బందులు కలుగుతున్నాయా అని అధికారులను అడిగారు. స్త్రీశక్తి పథకాన్ని మహిళలు బాగా వాడుకుంటున్నారన్నారు చంద్రబాబు. మహిళలు అవసరమైనప్పుడు మాత్రమే ప్రయాణిస్తున్నారు.. ఈ ఉచిత బస్సు పథకం విజయవంతం కావడానికి సహకరిస్తున్న మహిళలకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాగే సహకరించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల సహకారం ఉంటే మరింత ఉత్సాహంగా పనిచేస్తామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో సీట్ల కోసం ఇబ్బందులు, గందరగోళం వంటి ఘటనలు ఎక్కడా లేవన్నారు ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు. గతంలో బస్సుల్లో ప్రయాణించే మహిళల సంఖ్య 40 శాతంగా ఉండేది.. ఇప్పుడు అది 65 శాతానికి పెరిగిందన్నారు. స్త్రీశక్తి పథకం బస్సులకు లైవ్ ట్రాకింగ్ విధానం తీసుకురావాలని సీఎం అడిగారు. గుంటూరు డిపోలో రెండు మూడు రోజుల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా లైవ్ ట్రాకింగ్ ప్రారంభిస్తామని ఎండీ తెలిపారు. ఆ తర్వాత రాష్ట్రమంతా అమలు చేస్తామన్నారు.

# అమెరికా సుంకాలపై ప్రధాని మోదీ రియాక్షన్..! ఎంత ఒత్తిడి వచ్చినా..



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలను పరోక్షంగా ప్రస్తావిస్తూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోమవారం మాట్లాడుతూ.. చిన్న వ్యాపారవేత్తలు, రైతులు, పశుసంవర్ధకులకు ఎటువంటి హాని జరగనివ్వమని అన్నారు. ఎంత ఒత్తిడి వచ్చినా, దానిని తట్టుకునే శక్తిని తన ప్రభుత్వం పెంచుకుంటూనే ఉంటుందని తెలిపారు."నేడు ప్రపంచంలో ప్రతి ఒక్కరూ ఆర్థిక ప్రయోజనాల ఆధారంగా రాజకీయాలు చేయడంలో బిజీగా ఉన్నారు. ఈ అహ్మదాబాద్ భూమి నుండి నా చిన్న పారిశ్రామికవేత్తలు, నా చిన్న దుకాణదారులు, నా రైతు సోదరులు, నా పశుపోషణ సోదరులకు గాంధీ భూమిపై నుంచి చెప్పింది ఏంటంటే.. అది చిన్న పారిశ్రామికవేత్తలు, రైతులు లేదా నా దేశంలోని పశుపోషకులు అయినా అందరికీ నేను మీకు పదే పదే హామీ ఇస్తున్నాను, మీ ప్రయోజనాలు మోదీకి చాలా ముఖ్యమైనవి. నా ప్రభుత్వం చిన్న పారిశ్రామికవేత్తలు, రైతులు, పశుపోషకులకు ఎటువంటి హాని జరగనివ్వదు. ఎంత ఒత్తిడి వచ్చినా, తట్టుకునే శక్తిని పెంచుకుంటూనే ఉంటాం. నేడు ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ గుజరాత్ నుండి చాలా శక్తిని పొందుతోంది, దీని వెనుక రెండు దశాబ్దాల కృషి ఉంది అని ప్రధాని మోదీ అన్నారు.పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత భారత్ ప్రారంభించిన ఆపరేషన్ సిందూర్ గురించి ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ మన సైన్యం పరాక్రమానికి, సుదర్శన్ చక్రధరి మోహన్ భారతదేశ సంకల్ప శక్తికి చిహ్నంగా మారిందని అన్నారు. "చరా?ధారి మోహన్, మన పూజ్య బాపు స్వదేశీ ద్వారా భారతదేశ శ్రేయస్సు మార్గాన్ని చూపించారు. ఇక్కడ మనకు సబర్మతి ఆశ్రమం ఉంది. ఆయన పేరు మీద దశాబ్దాలుగా అధికారం అనుభవించిన పార్టీ బాపు ఆత్మను చితకబాదిందని ఈ ఆశ్రమం సాక్ష్యంగా నిలుస్తుంది. బాపు స్వదేశీ మంత్రంతో ఏం చేసింది? ఈ రోజు గత కొన్ని సంవత్సరాలుగా గాంధీ పేరుతో పగలు రాత్రి రాజకీయం చేసే వారి నోటి నుండి స్వచ్ఛత లేదా స్వదేశీ అనే పదాలు మీరు విని ఉండరు. వారి అవగాహనకు ఏమి జరిగిందో ఈ దేశం అర్థం చేసుకోలేకపోతోంది అని ప్రధాని ఆయన అన్నారు.గుజరాత్‌లో లాక్‌డౌన్ సమయంలో కర్ఫ్యూ గురించి ప్రధాని మోదీ మాట్లాడుతూ.. "నేటి యువతరం ఇక్కడ దాదాపు ప్రతిరోజూ కర్ఫ్యూలు విధించిన రోజులను చూడలేదు. ఇక్కడ వ్యాపారం చేయడం కష్టంగా ఉండేది. అశాంతి వాతావరణం కొనసాగింది. అహ్మదాబాద్ దేశంలోని అత్యంత సురక్షితమైన నగరాల్లో ఒకటి. గుజరాత్‌లో శాంతి భద్రతల వాతావరణం ఎలా సృష్టించబడిందో, దాని ఆహ్లాదకరమైన ఫలితాలను మనం ప్రతిచోటా చూస్తున్నాం. నేడు గుజరాత్‌లో అన్ని రకాల పరిశ్రమలు విస్తరిస్తున్నాయి. మన రాష్ట్రం తయారీ కేంద్రంగా ఎలా మారిందో చూసి గుజరాత్ మొత్తం గర్వంగా ఉంది అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈలోగా అమెరికాలో సుంకాల ప్రభావాన్ని ఎదుర్కొంటున్న భారతీయ ఎగుమతిదారులకు తీసుకునే చర్యలను సమీక్షించడానికి ప్రధానమంత్రి కార్యాలయం ఆగస్టు 26న ఉన్నత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేస్తుంది. ఈ సమావేశానికి ప్రధానమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శి అధ్యక్షత వహిస్తారని భావిస్తున్నారు. వాషింగ్టన్ ప్రస్తుత సుంకాలను రెట్టింపు చేయడంతో ఎగుమతిదారులపై వ్యయ ఒత్తిడి పెరగడంతో బుధవారం నుండి అమెరికా మార్కెట్లోకి ప్రవేశించే భారతీయ వస్తువులు 50 శాతం సుంకాన్ని ఎదుర్కోవలసి ఉంటుంది.

## ప్రేమ పెళ్లిళ్లకు వేదికగా ఆ పార్టీ ఆఫీసులు!

తమిళనాడులో పెరుగుతున్న పరువు హత్యలను అరికట్టేందుకు సీపీఎం పార్టీ కార్యాలయాలను ప్రేమ వివాహాలకు వేదికగా మార్చాలని నిర్ణయించింది. ఈ నిర్ణయం ప్రేమికులకు భరోసా కల్పిస్తుందని పార్టీ నమ్ముతుంది. కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు అండగా ఉండాలని ఆ పార్టీ నాయకులు తెలిపారు.చాలా వరకు పెద్దలను ఎదిరించి జరిగే ప్రేమ పెళ్లిళ్లు రిజిస్ట్రార్ ఆఫీస్‌లోనో, ఆర్యసమాజ్‌లోనో లేదా గుళ్లలోనో జరుగుతూ ఉంటాయి. కానీ ఇక నుంచి ఓ రాజకీయ పార్టీ ఆఫీసులు కూడా ప్రేమ పెళ్లిళ్లలకు వేదికగా మారనున్నాయి. తమ పార్టీ ఆఫీసులు ప్రేమ పెళ్లిళ్ల కోసం సిద్ధంగా ఉంటాయంటూ, ప్రేమికుల కోసం తమ పార్టీ ఆఫీస్ తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయంటూ స్వయంగా ఆ పార్టీ నుంచే అధికారిక ప్రకటన వెలువడింది. ఇంతకీ ఆ రాజకీయ పార్టీ ఏదంటే.. సీపీఎం. సామాజిక సంస్కరణల దిశగా తమిళనాడు సీపీఎం ఒక కీలక ముందడుగు వేసింది. రాష్ట్రంలో పెరిగిపోతున్న పరువు హత్యలకు వ్యతిరేకంగా తమ పార్టీ కార్యాలయాలను ప్రేమ వివాహాలకు వేదికగా మారుస్తున్నట్లు సంచలన ప్రకటన చేసింది.మైలాపూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పి.షణ్ముగం ఈ ప్రకటన చేశారు. రాష్ట్రంలో పరువు హత్యల ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని, ఈ దురాచారాన్ని అరికట్టేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు అండగా నిలవాల్సిన బాధ్యత తమపై ఉందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పరువు హత్యలను అరికట్టేందుకు తక్షణమే ఒక కఠినమైన చట్టాన్ని తీసుకురావాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రానున్న అసెంబ్లీ సమావేశాల్లోనే ఇందుకు సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టాలని కూడా ఆయన కోరారు. షెడ్యూల్డ్ కులాలు, తెగలు, ఇతర వెనుకబడిన వర్గాల మధ్యనే కాకుండా, కొన్నిసార్లు ఒకే సామాజికవర్గంలో కూడా పరువు హత్యలు జరుగుతున్నాయని షణ్ముగం ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ తీసుకున్న ఈ నిర్ణయం ప్రేమ జంటలకు భరోసా కల్పిస్తుందని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా సీపీఎం తీసుకున్న ఈ నిర్ణయంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

## ఈ వస్తువులపై భారీగా జీఎస్టీ తగ్గింపు.. లిస్టులో ఏం ఉన్నాయంటే..?




ఈ సారి ప్రజలు డబుల్ దీపావళి జరుపుకుంటారని స్వాతంత్ర్య దినోత్సవం నాడు ప్రధాని మోదీ అన్నారు. జీఎస్టీ విధానంలో కీలక సంస్కరణలు తీసుకొస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో సెప్టెంబర్ 3, 4 తేదీల్లో జీఎస్టీ కౌన్సిల్ సమావేశం కానుంది. ఈ సమావేశంలో వివిధ వస్తువులు, సేవలపై పన్ను రేట్లను తగ్గించడంపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ఈ సమావేశంలో తీసుకునే ముఖ్యమైన నిర్ణయాలు ప్రజలకు భారీ ఊరటనిచ్చే అవకాశం ఉంది.

పన్ను రేట్లలో భారీ మార్పులు?

సిమెంట్‌పై జీఎస్టీ తగ్గింపు: సిమెంట్‌పై ప్రస్తుతం ఉన్న 28శాతం జీఎస్టీ రేటును 18శాతానికి తగ్గించే ప్రతిపాదన పరిశీలనలో ఉంది. ఈ తగ్గింపు నిర్మాణ రంగానికి, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఊతమిస్తుంది. వినియోగదారులకు కూడా ఇళ్ల నిర్మాణం మరింత చౌకగా మారే అవకాశం ఉంది.వ్యక్తిగత బీమాపై జీరో: వ్యక్తులు కొనుగోలు చేసే టర్మ్ ఇన్సూరెన్స్, ఆరోగ్య బీమా పాలసీలపై జీఎస్టీని సున్నాకి తగ్గించే ప్రతిపాదన కూడా కౌన్సిల్ ముందుకు రానుంది. ఈ చర్య ఆరోగ్య బీమాను ప్రోత్సహించి, దేశంలో బీమా పరిధిని పెంచేందుకు తోడ్పడుతుంది.


సెలూన్ సర్వీసులపై : ప్రస్తుతం మధ్యస్థం నుండి హై-ఎండ్ సెలూన్‌లపై విధించే 18శాతం జీఎస్టీని 5శాతానికి తగ్గించవచ్చని భావిస్తున్నారు. ఈ మార్పు సాధారణ ప్రజలకు సెలూన్ సర్వీసులను మరింత అందుబాటులోకి తీసుకొస్తుంది.

ఆహార – వస్త్రాలపై ఒకే శ్లాబు: ఆహార, వస్త్ర వస్తువులన్నింటినీ 5శాం పన్ను శ్లాబ్‌లోకి తీసుకురావాలని ప్రతిపాదించారు. ఇది ఆహార, వస్త్ర పరిశ్రమలలో వర్గీకరణ సమస్యలను తొలగించి, పన్ను విధానాన్ని మరింత సులభతరం చేస్తుంది.

జీఎస్టీ వ్యవస్థ పునర్నిర్మాణం

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో జీఎస్టీ వ్యవస్థను పూర్తిగా పునఃపరిశీలించే అవకాశం ఉంది. వివిధ పన్ను శ్లాబ్‌లను కేవలం రెండు ప్రధాన శ్లాబ్‌లుగా ఏకీకృతం చేయాలని కౌన్సిల్ భావిస్తోంది. కొన్ని విలాసవంతమైన వస్తువులపై 40శాతం పన్ను కొనసాగించవచ్చు.ఈ ప్రతిపాదనలు జీఎస్టీ వ్యవస్థను సరళీకృతం చేసి, పన్ను విధానంపై ఉన్న గందరగోళాన్ని తగ్గించడానికి ఉపయోగపడనున్నాయి. అయితే పశ్చిమ బెంగాల్ వంటి కొన్ని రాష్ట్రాలు 40శాం పన్ను పరిమితిని మరింత పెంచాలని కోరాయి. కానీ అధికారులు ఇది చట్టపరమైన సవరణలను కోరుతుందని, ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. 8ఏళ్ల క్రితం జీఎస్టీ అమల్లోకి వచ్చినప్పటి నుంచి పన్ను వ్యవస్థను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, వినియోగదారులకు, ప్రభుత్వానికి ప్రయోజనం కలిగేలా సమతుల్యం చేయడానికి ఈ సమావేశం ఒక ముఖ్యమైన వేదిక కానుంది. ఈ నిర్ణయాలన్నీ అమలైతే, ప్రజలకు ధరల భారం తగ్గే అవకాశం ఉంది.

## ఎయిర్‌పోర్ట్‌లో అనుమానాస్పదంగా కనిపించిన లేడీ..! ఆపి చెక్ చేయగా.. అధికారులు షాక్




హైదరాబాద్: ఎయిర్‌పోర్ట్‌లో కొన్ని వేల రాకపోకలు సాగిస్తుంటారు. అలాగే అధికారులు నిత్యం తనిఖీలు చేస్తుంటారు. అయినా కూడా కొంతమంది తప్పుడు మార్గంలో, అధికారుల కళ్లుగప్పి తప్పుడు పనులు చేస్తుంటారు. కొన్ని సార్లు మాత్రం అధికారులు అలాంటి వారిని వారి ముఖాలు చూసే పసిగట్టేస్తారు. తాజాగా అలాంటి సంఘటనే ఒకటి చోటు చేసుకుంది. ఓ ఎయిర్ పోర్ట్‌లో అనుమానాస్పదంగా కనిపించిన ఓ మహిళను ఆపి చెక్ చేయగా అధికారులకు మైండ్ బ్లాంక్ అయింది. అసలేం జరిగిందంటే..?చెన్నై విమానాశ్రయంలో రూ.20 కోట్ల విలువైన మాదకద్రవ్యాలతో ఒక మహిళ పట్టుబడిన సంఘటన సంచలనం సృష్టించింది. ఈ విషయంలో కేంద్ర మాదకద్రవ్యాల నియంత్రణ విభాగం అధికారులు ముమ్మర దర్యాప్తు నిర్వహిస్తున్నారు. ప్రతిరోజూ లక్షలాది మంది ప్రయాణికులు చెన్నై విమానాశ్రయానికి వస్తారు. అంతేకాకుండా ఇక్కడి నుండి స్థానిక, అంతర్రాష్ట్ర, విదేశాలకు ప్రతిరోజూ వందలాది విమానాలు నడుస్తాయి. ఎప్పుడూ రద్దీగా ఉండే చెన్నై విమానాశ్రయంలో తనిఖీలు చాలా కఠినంగా ఉంటాయి.ఏదో ఒక సమయంలో ప్రయాణికులు కొన్ని అక్రమ రవాణా సంఘటనలలో పాల్గొంటారు. ఈ పరిస్థితిలో చెన్నై అంతర్జాతీయ విమానాశ్రయంలోకి మాదకద్రవ్యాలు అక్రమంగా రవాణా అవుతున్నాయని సెంట్రల్ యాంటీ-డ్రగ్ యూనిట్ అధికారులకు రహస్య సమాచారం అందింది. విదేశాల నుండి మాదకద్రవ్యాలు వస్తున్నట్లు సమాచారం అందడంతో అధికారులు, కస్టమ్స్ అధికారులతో కలిసి విదేశాల నుండి వచ్చే అన్ని విమాన ప్రయాణికులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.ఈ క్రమంలో ఆగస్టు 23న ఖతార్ రాజధాని దోహా నుండి ఒక ప్రయాణీకుల విమానం చెన్నైకి వచ్చింది. ఆ విమానంలోని ప్రయాణికులందరినీ సెంట్రల్ నార్కోటిక్స్ కంట్రోల్ యూనిట్, కస్టమ్స్ అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఆ సమయంలో ఆఫ్రికన్ దేశం నుండి దోహా మీదుగా చెన్నైకి వచ్చిన నైజీరియన్ మహిళను ఆపారు. 30 ఏళ్ల మహిళను చెన్నైకి ఎందుకు వచ్చిందని కూడా ప్రశ్నించారు. ఆమె విద్యాపరమైన పని కోసం వచ్చానని చెప్పింది. కానీ ఆమె చర్యలపై అనుమానం వచ్చిన అధికారులు ఆమె వస్తువులను తీవ్రంగా తనిఖీ చేశారు. ఆ తర్వాత ఆమె వద్ద నల్లటి పొట్లాలను కనుగొన్నారు.

**రూ.20 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం**

వాటిని పరీక్షించగా అవి డ్రగ్స్‌గా తేలాయి. తదుపరి దర్యాప్తులో అది కొకైన్ అని తేలింది. మహిళా ప్రయాణీకురాలి నుండి దాదాపు 2 కిలోల మాదకద్రవ్యాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మాదకద్రవ్యం అంతర్జాతీయ విలువ దాదాపు రూ.20 కోట్లు ఉంటుందని సెంట్రల్ నార్కోటిక్స్ కంట్రోల్ యూనిట్ అధికారులు తెలిపారు. కస్టమ్స్ అధికారులు నైజీరియాకు చెందిన మహిళను అరెస్టు చేశారు. ఆమె చెన్నైకి డ్రగ్స్‌ను ఎందుకు తీసుకువచ్చిందో తెలుసుకోవడానికి వివిధ దశల దర్యాప్తు జరుగుతోంది? ఆమెకు చెన్నైలోని ఏదైనా ముఠాతో సంబంధం ఉందా? ఈ మహిళ కూడా అంతర్జాతీయ మాదకద్రవ్యాల అక్రమ రవాణా ముఠాలో భాగమేనా? అనే కోణంలో విచారణ జరుపుతున్నారు. నైజీరియన్ మహిళపై మాదకద్రవ్యాల నియంత్రణ చట్టం కింద కేసు నమోదు చేసి, కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.

## 600 మంది పోలీసులు, 60 సీసీ కెమెరాలు.. ఖైరతాబాద్ గణేషుడి ఆగమనం మీరూ చూశారా.?



హైదరాబాద్: బుధవారం వినాయకచవితి పర్వదినం రోజున ఖైరతాబాద్ గణేషుడు కొలువు తీరనున్నాడు. వినాయక చవితి రోజున ఉదయం 6 గంటలకు తొలి పూజ ఉంటుంది. ఆ తర్వాత 10 గంటలకు కలశ పూజ, ప్రాణ ప్రతిష్ట చేస్తారు. ప్రాణ ప్రతిష్ఠకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ దిష్ణు దేవ్ వర్మ హాజరు కానున్నారు. 20 మంది సిద్ధాంతిలు కలశపూజ, ప్రాణప్రతిష్ఠ నిర్వహిస్తారు. 1954లో ఒక అడుగుతో మొదలైన ఖైరతాబాద్ వినాయకుడి ప్రస్థానం.. 60 ఏళ్ల పాటు ప్రతి ఏటా ఒక్కో అడుగు పెరుగుతూ.. ఆపై 2014 నుంచి ప్రతియేటా ఒక్కో అడుగు తగ్గిస్తూ వచ్చారు. ఖైరతాబాద్ గణేశునికి 71 ఏళ్ల చరిత్ర ఉంది. మహా గణపతి వద్ద పోలీసులు భారీ బందోబస్తుతో భారీ కేడ్లు ఏర్పాటు చేశారు. 600 మంది పోలీసులతో పాటు, 60 సీసీ కెమెరాలతో భద్రతా పర్యవేక్షణ చేయనున్నారు. 100 మంది ప్రైవేటు సెక్యూరిటీ సిబ్బంది, అంబులెన్సులు కూడా సిద్ధం చేశారు. సెప్టెంబర్ 6 సాయంత్రం వరకు ప్రతిరోజూ ఉదయం 6 నుండి రాత్రి 11 గంటల వరకు భక్తులు దర్శనం చేసే అవకాశం కల్పిస్తున్నారు. ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 6 వరకు ఖైరతాబాద్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. భక్తుల రద్దీని బట్టి ఉదయం 11 గంటల నుంచి రాత్రి వరకు ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని ట్రాఫిక్ అధికారులు అంటున్నారు.రాజీవ్ గాంధీ విగ్రహం నుంచి మింట్ కాంపౌండ్ మార్గం మూసివేసి నిరంకారీ జంక్షన్ వైపు, ఓల్డ్ సైఫాబాద్ పోలీస్ స్టేషన్ నుంచి బడా గణేశ్ వైపు వచ్చే వాహనాలు ఇక్బాల్ మీనార్ వైపు, మింట్ కాంపౌండ్ నుంచి ఐమాక్స్ వైపు వెళ్లే ట్రాఫిక్‌ను తెలుగు తల్లి జంక్షన్ వైపు, మింట్ కాంపౌండ్ వైపు వచ్చే వాహనాలు తెలుగు తల్లి జంక్షన్ లేదా ఖైరతాబాద్ ఫ్లైఓవర్ వైపు, ఖైరతాబాద్ పోస్టాఫీసు లేన్ నుంచి రైల్వే గేట్ వైపు వెళ్లే ట్రాఫిక్ పాత సైఫాబాద్ పోలీస్ స్టేషన్ జంక్షన్ వైపు ట్రాఫిక్ మళ్ళించారు. నెక్లెస్ రోడ్, ఎన్టీఆర్ గార్డెన్ వైపు నుంచి వచ్చే వారు రేస్ రోడ్, ఎన్టీఆర్ ఘాట్, హెచ్‌ఎండీఏ పార్కింగ్, ఐమాక్స్ ఎదుట ఖాళీ స్థలం, సరస్వతి విద్యా మందిర్ హైస్కూల్ వద్ద, ఖైరతాబాద్ జంక్షన్ వైపు నుంచి వచ్చే వాహనాలు విశ్వేశ్వరయ్య భవన్ వద్ద పార్కింగ్ సౌకర్యం కల్పించారు.69 అడుగుల ఎత్తు, 28 ఆడుగుల వెడల్పుతో శాంతమూర్తిగా బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల త్రిశక్తి సమేతుడిగా రూపుదిద్దుకుంటున్నాడు. గణపయ్యకు ఇరువైపులా పూరి జగన్నాథుడు సుభద్ర, బలరాముడి సహా లక్ష్మీ సమేత హయగ్రీవస్వామి, ఖైరతాబాద్ గ్రామదేవతగా పిలువబడే గజ్జెలమ్మ అమ్మవారిని తీర్చిదిద్దుతున్నారు. గణపతికి తొమ్మిది రోజులు తొమ్మిది రకాల హెూమాలు చేస్తారు.. అదేవిధంగా కాశీ నుంచి లక్ష రుద్రాక్షలు తీసుకువచ్చి గణపతి మెడలో వేస్తారు. వినాయకుడి కళ్యాణంతో పాటు పదవి విరమణ చేసిన ప్రభుత్వ పురోహితులచే లక్ష వినాయక నామార్చన చేయనున్నారు. ఖైరతాబాద్ గణేషుడికి 60 అడుగుల భారీ చేనేత నూలు కండువా, 60 అడుగుల గాయత్రి యజ్ఞోపవీతాన్ని చేనేత కార్మికులు ప్రత్యేకంగా తయారు చేయించి సమర్పిస్తారు.

**ఖైరతాబాద్ గణేషుడి విశేషాలు..**

-తొలినాళ్ళో హైదరాబాద్ నగరమంతా వినాయకులను నిమజ్జనం చేసినా.. ఇక్కడ మాత్రం 20 నుంచి నెల రోజుల వరకు ఉత్సవాలు జరిగేవి.

-1960లో ఖైరతాబాద్ వినాయకుడిని ఏనుగుపై ఊరేగిస్తూ సాగర్‌కు తీసుకెళ్లి నిమజ్జనం చేశారు.

-1982లో రెండు పడవలను కలిపి వాటిపై ఖైరతాబాద్ విగ్రహాన్ని హుస్సేన్‌సాగర్ మధ్యలోకి తీసుకెళ్లి నిమజ్జనం చేశారు.

-2011లో కాకినాడ సమీపంలోని తాపేశ్వరానికి చెందిన సురుచి ఫుడ్స్ నిర్వాహకుడు మల్లిబాబు 500 కిలోల లడ్డూను ఖైరతాబాద్ గణపతి చేతిలో ఉంచారు.

-తమిళనాడుకు చెందిన శిల్పి రాజేంద్రన్‌తో పాటు దాదాపు 150 మంది కళాకారులు మూడునెలలపాటు బృందాలుగా పనిచేసి వినాయకుడికి రూపకల్పన చేస్తారు.

## లంచం డబ్బుతో దొరికితే జైలుకే.. నో బెయిల్




హైదరాబాద్: తెలంగాణలో అవినీతి అధికారులకు ఏసీబీ షాక్ ఇస్తోంది. వారి వద్ద నుంచి వందల కోట్ల అక్రమాస్తులను జప్తు చేయడమే కాక.. వారిని జైలుకు కూడా పంపుతోంది. లంచం తీసుకుంటూ పట్టుబడిన వారికి బెయిల్ కూడా దొరకడం లేదు. ఈ ఏడాది ఇప్పటి వరకు 162 అకేసులు నమోదు చేసి 180 మందిని అరెస్ట్ చేశారు. వీరిలో కొందరికి నెలల సమయం గడుస్తున్నా బెయిల్ రాక జైల్లోనే మగ్గుతున్నారు. ఆ వివరాలు..తెలంగాణలో అవినీతి అధికారులకు ఏసీబీ చుక్కలు చూపిస్తోంది. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టిన కేసుల్లో వందల కోట్ల రూపాయల విలువ చేసే అక్రమాస్తులను స్వాధీనం చేసుకోవడం, ఆస్తులను జప్తు చేసుకోవడంతో పాటుగా.. అవినీతి అధికారులకు ఊహించని షాకిస్తోంది.. లంచం తీసుకుంటూ పట్టుబడినా.. ఆదాయానికి మించి ఆస్తులున్నా.. వారిని నేరుగా జైలుకే పంపుతుంది. ముందస్తు బెయల్‌కు దరఖాస్తు చేసుకునేందుకు కూడా అవకాశం ఇవ్వడం లేదు.ఇక గత కొన్నాళ్లుగా తెలంగాణలో ఏసీబీ అధికారులు దూకుడుగా ముందుకు సాగుతున్నారు. ఈ ఏడాది ఇప్పటి వరకు అనగా 8 నెలల కాలంలోనే మొత్తం 162 కేసులు నమోదు చేసింది. అలానే ప్రైవేటు వ్యక్తులతో పాటుగా.. దాదాపు 180 మందిని ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. వీరిలో 22 మంది మూడు నెలలుగా జైలులోనే ఉంటున్నారు. జులై 22న ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో కాళేశ్వరం ఈఎన్సీ మురళీధర్‌ను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఆయనకు నెల రోజులకు పైగా బెయిల్ లభించ లేదు. బెయిల్ కోసం అప్లై చేసుకున్న పిటిషన్లను కోర్టులు డిస్మిస్ చేశాయి. అలానే ఏప్రిల్ నెలలో ఈఎన్సీ హరిరాంను అరెస్ట్ చేయగా.. 52 రోజుల పాటు ఆయన జైల్లోనే ఉన్నారు.ప్రభుత్వం నుంచి వేతనం పొందుతున్న ఉద్యోగులతో పాటుగా.. పబ్లిక్ సర్వీస్‌లో ఉన్న ప్రతి ఒక్కరి మీద ఏసీబీ నిఘా పెడుతుంది. లంచం, అక్రమార్జన గురించి ఫిర్యాదులు అందిన వెంటనే.. రంగంలోకి దిగుతుంది. అనంతరం దర్యాప్తులో భాగంగా లంచం డిమాండ్ చేసిన ఉద్యోగులు, ప్రైవేట్ వ్యక్తుల గురించి ఆరా తీస్తుంది. బాధితుల నుంచి అందే ఆధారాలను పరిశీలిస్తుంది. ఆతర్వాత సంబంధిత అధికారులను పట్టుకునేందుకు రంగంలోకి దిగుతుంది. ముందుగా పరిసర ప్రాంతాలను గమనించి, సాంకేతిక ఆధారాలు సేకరిస్తారు. 2 రకాల కెమికల్స్ పూసిన కరెన్సీ నోట్లు ఇచ్చి.. బాధితుడికి స్పై కెమెరాలు అమర్చుతారు. ఆ తర్వాత అధికారులు లంచం తీసుకునే దగ్గర నుంచి.. వారి వద్ద నుంచి ఆ మొత్తం స్వాధీనం చేసుకునే వరకు ఏసీబీ అధికారులు వీడియో రికార్డ్ చేస్తారు.ఇలా రికార్డింగ్ చేసిన వీడియోలను కోర్టుకు సమర్పిస్తారు. అయితే, సాధారణంగా క్రిమినల్ కేసుల్లో.. పలు రకాల నేరాలకు సంబంధించి వాటి తీవ్రత ఆధారంగా 15 రోజుల్లోగా బెయిల్ వచ్చే అవకాశం ఉంది. కానీ, ఏసీబీ కేసుల్లో మాత్రం అలాంటి ఛాన్స్ లేదు. ముందస్తు బెయిల్ సహా రెగ్యులర్ బెయిల్ పొందాలన్నా సరే.. తీవ్రతను బట్టి 2-3నెలల పాటు జైల్లో ఉండాల్సిందే. కొన్ని కేసుల్లో కనీసం నెల రోజులైనా జైల్లో ఉండాల్సి వస్తుంది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో డాక్యుమెంట్ల పరిశీలన, ప్రాసిక్యూషన్ ఆధారాలు కూడా సేకరిస్తున్నారు.

# Strengthening India's green shield for climate and disaster resilience

At the heart of India's climate crisis lies a neglected truth: while reckless development and climate change accelerate risks, India's most powerful line of defence — its forests — remains underutilised. Forests are living systems that regulate water, stabilise slopes, cool cities, buffer coasts, and act as carbon sequesterIndia is currently facing a rise in disasters. The record-breaking heatwaves of 2024, with temperatures in parts of Rajasthan exceeding 50 °C, served as a stark warning of the extremes ahead. Cyclones Asna and Fengal caused widespread damage along the coasts, while Himalayan states endured snowstorms, flash floods, landslides, and the looming threat of glacial lake outbursts.The year 2025 has proven to be equally harsh. Uttarakhand and Himachal Pradesh have experienced unexpected cloudbursts, slope failures, and swiftly retreating glaciers that continue to destabilise fragile mountain ecosystems. Himachal Pradesh, specifically, faced repeated cloudbursts and flash floods that ravaged communities. At the beginning of August, the Himalayan village of Dharali was ravaged by a devastating flood, believed to have been caused by a glacial lake outburst.Just weeks later, a sudden cloudburst in Kishtwar, Jammu and Kashmir, unleashed torrents of water that devastated houses, livelihoods, and lives.These calamities are no longer isolated shocks but part of a systemic crisis. They are driven by a changing climate, reckless development in vulnerable areas, and most significantly, the degradation of natural buffers. Among the strongest of these natural buffers are forests — living systems that regulate rainfall, stabilise slopes, store carbon, and shield vulnerable communities from the worst impacts of climate extremes.

**Forests: Nature's Climate Regulators**

Forests are not merely scenic landscapes; they function as dynamic, self-supporting ecosystems that regulate climate and risks. They capture rainwater and slow its runoff, reducing flood peaks. Their root structures stabilise soils and slopes, reducing the risk of landslides. Coastal mangroves absorb the energy of storm surges, while in arid areas, shelterbelts protect farmlands from dust storms. In cities, tree cover lowers surface temperatures and reduces flash flooding by absorbing rainwater.The India State of Forest Report 2023 reveals that forests and tree cover now extend over 25.17 per cent of the country's geographical area — 827,357 square kilometres — marking a modest but significant increase from 2021. The estimated total carbon stock in the nation's forests is 7,285.5 million tonnes. The carbon stock of the country has risen by 81.5 million tonnes in comparison to the previous assessment. Regarding status on achievement of target under Nationally Determined Contribution (NDC) related to carbon sequestration, the current assessment shows that India's carbon stock has reached 30.43 billion tonnes of CO2 equivalent; which indicates that as compared to the base year of 2005, India has already reached 2.29 billion tonnes of additional carbon sink as against the target of 2.5 to 3.0 billion tonnes by 2030.

**Forestry Throughout the Disaster Cycle**

Forests play a clear role throughout the entire disaster management cycle. During the prevention and mitigation phase, forests serve as buffers by managing water flow, minimising erosion, and reinforcing terrain stability. Coastal plantations protect inland regions from cyclonic winds and tidal waves, whereas inland forests lessen the intensity of droughts and sandstorms.Preparedness also benefits from forestry. In Uttarakhand, forest watchtowers linked to satellite telemetry have been integrated into wildfire early warning systems, enabling quicker responses and timely evacuation. Forest departments regularly provide training to communities in fire management, enhancing their capacity to deal with disaster risks.When disaster strikes, forests become a critical lifeline. Bamboo and wood serve as materials for temporary shelters, fodder supports livestock, and non-timber products offer food and medicine when supply chains fail. Forests also speed up recovery. Following Cyclone Fani, the restoration of mangroves in Odisha improved coastal defence while also rejuvenating livelihoods via fisheries and activities related to forests. In Bundelkhand, reforestation of watersheds enhanced groundwater recharge, turning drought-stricken villages into more resilient agricultural communities. In the Himalayas, focused reforestation has secured slopes and revived essential water regulation services.

**Perspectives from India and Other Regions**



India's forest programs illustrate how effectively focused actions can mitigate hazard risks. The restoration of mangroves in Odisha has shielded against cyclones. In the Kendrapara district of the state, villages shielded by mangroves suffered far less damage during the 1999 super cyclone and Cyclone Phailin (2013) than areas where mangroves had vanished. Uttarakhand's reforestation efforts in delicate catchments have minimised erosion and decreased flooding. In Rajasthan, establishing shelterbelts of resilient local species has safeguarded agricultural areas from desert winds and enhanced local microclimates.In Himachal Pradesh's Shiwalik hills, afforestation and watershed programs have reduced soil erosion and landslides, protecting slopes and water resources. In cities like Delhi and Hyderabad, urban forests and green belts have lowered temperatures by 2-3°C and reduced flood risks.These lessons resonate globally. Japan has historically preserved coastal forests as a form of green infrastructure to reduce the effects of tsunamis. Chile incorporates forestry into its climate and disaster strategies. These instances emphasise a significant reality: forests represent more than biodiversity; they embody survival and resilience.

**A Centre of Excellence in Forestry**

To effectively realise the potential of forestry in enhancing resilience, India should pursue well-planned and forward-looking measures. At the core of this transformation lies the vision to establish a Centre of Excellence in Forestry for Climate and Disaster Resilience (CEF-CDR) at the Indira Gandhi National Forest Academy — on the lines of the Centre for Disaster Management at the Lal Bahadur Shastri National Academy of Admin istration, Mussoorie — positioning it as a leading centre for forestry-based knowledge, innovation, and leadership in resilience building. Designed as a centre for knowledge, innovation, and application, its mission would be: "to utilise forestry as a primary defence against climate change and disasters, integrating science, technology, and local wisdom."This centre could promote specialised training, facilitate applied research, encourage technology adoption, and foster international partnerships — making sure forestry stays integral to India's resilience framework. This must be complemented by better incorporation of forestry into national and state climate and disaster resilience plans, regarding forests as essential infrastructure for resilience rather than an afterthought. Requiring Disaster Impact Assessments in addition to Environmental Impact Assessments for all significant projects will enhance the protection of vital forests from immediate economic compromises.The economic argument for forestry is as strong as the environmental one. Strategies for disaster risk reduction based on ecosystems provide benefits that far exceed their expenses. The contrast between natural and artificial defences is educational. Constructing seawalls along a coastline is highly costly, whereas rehabilitating mangroves provides similar or superior protection at a reduced price, along with additional advantages for fisheries, biodiversity, and carbon sequestration. Thus, investing in forests, therefore, is both a climate and financial strategy.India today faces a dual challenge: accelerating climate change and escalating disaster risks. Forests, known for their capacity to cool the environment, stabilise slopes, shield coasts, reduce floods, and support livelihoods, represent some of the nation's most valuable yet under-utilised resources.To harness their full potential, India needs to alter its perception and management of forests. They should no longer be viewed merely as passive biodiversity reserves but as proactive, strategic shields-green infrastructure vital to national resilience. Accomplishing this necessitates courageous policies, more robust institutions, scientific innovations, and community involvement. It requires the incorporation of environmental protections at each phase of development planning and disaster response.The way is evident. By treating forests as vital resources and investing in them with the seriousness they deserve, India can turn its "silent guardians" into active frontline defences — securing lives, livelihoods, and sustainable growth in an unpredictable climate.

# Israel's search for legitimacy amid mounting pressure

From the echoes of its precarious birth under invasion to the present challenges of battlefield intensity, international scrutiny, and internal dissent, Israel's struggle is no longer confined to securing territory. It is about safeguarding its identity and ensuring that survival is matched by legitimacy on the world stageIn the long arc of Israel's statehood, August 2025 stands as another crucible. The war in Gaza, once framed as an act of necessity, has hardened into a complex mix of battlefield intensity, democratic contestation, and external scrutiny. Beneath the artillery fire and diplomatic exchanges, Israel is grappling with a question less visible but more profound: the legitimacy of its very right to exist. Israel's history provides a lens to understand the current moment.In 1948, independence was declared in Tel Aviv under the looming threat of regional invasion. The new state, still absorbing refugees and lacking resources, was forced to defend its very right to exist against multiple Arab armies. The paradox of that moment remains instructive: a society fragile in numbers and means nevertheless prevailed militarily while simultaneously entrenching parliamentary institutions. For Palestinians, 1948 was remembered as rupture, displacement, and loss. Yet for Israel, it was the founding crucible of resilience — a demonstration that sovereignty would rest not merely on battlefield strength but also on building a functioning democratic polity.Caroline Glick has argued that Israel's founding experience continues to shape its approach today, linking its right to self-defense with its very existence. Einat Wilf emphasises that the conflict goes beyond borders, touching on the question of accepting Jewish sovereignty. Tzipi Livni notes that legitimacy relies not only on military strength but also on maintaining democratic institutions, even under severe threats. These perspectives illustrate how the challenges faced in 1948 still influence Israel's present situation. On the southern front, the Israel Defense Forces' advances into Rafah and Khan Yunis have unfolded with military precision. Yet every operation now takes place under real-time international observation. Each strike resonates beyond its immediate target; every civilian death becomes part of a wider narrative. The costs of war are measured not only in territory or security but also in reputation. Glick has long warned that Israel's most acute struggle is not only with rockets or missiles but with the erosion of its legitimacy in international law. "Once you accept the premise that self-defense is illegitimate," she has observed, "you've accepted the premise that the state itself is illegitimate." Her words frame Jerusalem's refusal to embrace international frameworks that appear to condition Israel's security on moral approval. For Glick, the core struggle is not in Gaza or Lebanon but in the perception of Israel's sovereignty itself. At home, the endurance of Israel's institutions remains both its strongest assurance and its most fragile asset. Livni, one of the country's most respected voices on democracy and governance, has cautioned against bending democratic norms under the stress of conflict: "The majority cannot decide tomorrow that there will be elections every ten years… there are limits." Her reminder is clear: democratic resilience cannot be suspended even under existential threat. Weakening courts, freedoms, or accountability would concede more than any military reversal could impose. The tension between survival and democratic fidelity is visible not only in parliamentary debates but also in Israel's public squares. In Tel Aviv, dissent remains visible — from protests over hostages to demonstrations against judicial reform. Even as Israel's internal foundations are tested, its regional environment is shifting rapidly. Washington remains its indispensable ally, but US patience has been stretched under the weight of humanitarian alarms and mounting domestic political pressures. Republicans have rallied behind Israel with unqualified backing, while Democrats navigate a more complex landscape — balancing traditional support with rising progressive dissent. American Jewish communities reflect these divisions, with synagogues, civic forums, and university campuses becoming stages for fierce debates on the meaning of solidarity. For Israel, accustomed for decades to bipartisan reassurance, US domestic politics now shape the predictability of its most vital alliance.Policy choices within Israel sharpen the question of permanence.

# Impact of CBAM on India: A Velvet Glove around Iron Fist


While the tariff and trade has taken the central stage in the current international discourse, there are other trade measures such as CBAM silently spreading its wings. Retreat of the United States (US) from the Paris Climate Accord and the upsurge in global environmental trade measures like EU carbon border adjustment mechanisms (CBAM) have worsened the already paralysed global climate governance. CBAM, a controversial trade protection measure, can significantly distort the global trade order and alter the industrial practices of developing countries in their effort towards industrial decarbonisation and global trade competitiveness. Premised as a mechanism to plug the carbon leakage that may spill from the EU to other countries, as the latter have lax domestic emission standards, the mechanism projects to accelerate the decarbonisation efforts across countries through the imposition of carbon prices on exports to the EU.For instance, while the EU's carbon price hovered around €80-100 per ton of $CO_2$, in most of the other parts of the world, it remains below €10 per ton, which could be a major factor driving the relocation of the emission-intensive industries away from the EU. To start with, the mechanism aims to cover six high-emission intense sectors: cement, iron and steel, aluminum, fertilisers, electricity, and hydrogen, aiming at minimising the significant risk of carbon leakage from the EU region.CBAM is espoused by many countries like Brazil, China, and India as a trade barrier and is touted as a unilateral measure by EU. It is argued as a strategically designed protectionist measure by the EU, defying the principles of multilateralism and violating the



norms of the World Trade Organisation (WTO). Trade experts argue that CBAM is in contradiction with the Most-Favoured-Nation (MFN) clause under General Agreement on Tariffs and Trade Article I, which calls for equal treatment for "like" products from all WTO members. CBAM, by levying differential tariffs on different products based on the embedded carbon content of the product, breaches the WTO clause of MFN. In addition, the design principle of CBAM is also in conflict with the Common But Differentiated Responsib ilities - Respec tive Capabilities (CBDR-RC) principle of UNFCCC, which is considered central to international climate negotiations and driving global climate governance architecture. At the heart of the CBDR-RC principle lies the differential responsibility of nation states to address climate issues based on the differences in their historical emissions, current capabilities, and developmental priorities of countries. However, CBAM, which levies uniform carbon costs irrespective of developing countries' emission positions and economic capabilities, undermines the very core of the CBDR principle. By doing so, it adversely impacts the climate governance order, which has already been fractured due to several other reasons.Apart from the above, the CBAM, by its design, has provisions to mobilise financial resources for the EU and its member countries. The architecture of such a regulatory measure has made explicit provision for generating revenue through CBAM for the EU and its member countries. Revenue potential estimates indicate that CBAM could mobilise more than $80 billion per year till 2040.The quantum of the revenue would be dependent on the purchase of CBAM certificates by the EU importers based on the magnitude of embedded emissions of carbon-intensive goods. The price of these certificates would be indexed to the weekly average auction price of EU-ETS allowances to ensure that the importers pay a carbon tariff equivalent to the tariff paid by the EU domestic producers. Starting from the definitive phase of 2026, the revenue collection would be part of the EU's general budget scheme and would be considered as its 'own resource', of which 3/4th will be part of the EU budget, and the remaining will be allocated to EU member states. The funds collected through selling CBAM certificates are intended to further the EU climate goals reinforced through various policy initiatives such as 'fit for 55'.Though the specific allocation plan for the revenue to be mobilised through CBAM is yet to get a definitive direction, however, it is caught in controversy due to various reasons. Some stakeholders favour directing these resources to meet the domestic industrial decarbonisation efforts, while others demand diverting a portion of the funds to support developing countries' climate efforts. Nothing concrete so far has emerged as a formal agreement in deciding the allocation of such resources to developing countries' climate actions, though pressure to allocate such funds to developing countries is escalating over time from a climate equity point of view. CBAM in its current form not only curtails the trade competitiveness of developing countries' exports but also poses an additional financial burden for the developing countries through the imposition of such a tax on their exported products. Unless a proper redistribution mechanism is explicitly integrated with the revenue framework of CBAM, it would lead to so-called "double whammy" effects for developing countries like India.CBAM will reshape India and EU trade dynamics. The exposure is concentrated, with iron and steel forming 76.83 per cent of India's CBAM-affected exports. Compliance costs and margin pressure will hit these sectors first. Without a managed glide path that provides time, tools, and finance, firms risk losing price competitiveness and market share even as they invest to cut emissions.Fairness and effectiveness must align. Developing countries need a phased adaptation window. The European Union should recycle CBAM revenues to fund capacity building and technology transfer. An equity-based adjustment should reflect historical responsibility, trade benefits, and development needs.Gopal K. Sarangi is Associate Professor and Head, TERI School of Advanced Studies; Shingle Sebastian is Research Scholar, DoPMS, TERI School of Advanced Studies & Laba nya P Jena is Visiting Senor Fellow, London School of Economics, and Director, CSI


# A Global Call to Unite Against Terrorism

The US designating TRF, a terrorist organisation validates India's stance-peace and terrorism cannot coexist — while highlighting deepening US-India convergence in building a united global front against terror The United States' recent decision to classify the Resistance Front (TRF) — a proxy of the Pakistan-based terror organisation Lashkar-e-Taiba (LeT) — as a Foreign Terrorist Organisation and designate it as a Specially Designated Global Terrorist (SDGT) has not only vindicated India's zero-tolerance policy on terrorism but also brought India and the US closer in their shared fight against terror. India has long sought to coordinate global efforts in combating terrorism, and its bold stand at the recent 2025 Shanghai Cooperation Organisation (SCO) summit reaffirmed its uncompromising stance against transnational terrorism.India's conviction is clear: In a world that is interconnected and facing common challenges such as terrorism, violence, and insurgency, true collaboration requires shared principles, mutual respect, and unwavering values. Peace and prosperity cannot coexist with terrorism and the proliferation of weapons of mass destruction (WMDs). At a time when territorial conflicts and wars rage across various regions of the globe, terrorist groups from neighbouring areas have sought to exploit instability in Kashmir, triggering public anxiety and drawing media attention to the declining morale of terror operatives.The April 22, Pahalgam terror attack, which killed 26 tourists and injured many more, stands out as one of the most heinous recent incidents. The merciless killing of civilians and Army personnel in the Valley in recent years underscores the continuing challenges in fighting terrorism. This reality highlights the urgent need for a comprehensive international framework to counter this menace.Domestically, India has developed a multi-layered security apparatus that targets terror financing, cyberterrorism, border infiltration, and maritime threats through advanced technology and strengthened intelligence operations. Yet, terrorists constantly evolve their tactics, creating an urgent need for global collaboration to develop communication systems and manage security arrangements that anticipate potential threats. What is required is prudence, foresight, and rapid mechanisms for cooperation between the security and defence establishments of nations worldwide.A shared strategy is essential to prepare for worst-case scenarios, including the possibility of biological or chemical weapons falling into terrorist hands. International cooperation in establishing stringent laws to prevent the possession and use of such weapons is indispensable. Equally important is the role of governments and the media in shaping public opinion against terrorism and ensuring quality information.Modern terror groups often exploit religious sentiments to garner mass support for their clandestine



operations. The increasing use of battery-operated explosive devices in public spaces has become another critical component of their tactics. Combating terrorism, therefore, requires a multi-pronged strategy: gathering prior intelligence, uncovering the covert missions of terror networks, countering propaganda with accurate information, and fostering close coordination among security, intelligence, and law enforcement agencies on a daily basis.To this end, coordinated programmes supporting both the armed forces and the police are necessary to strengthen their effectiveness in the face of extremist propaganda.While many nations have attempted to counter state-sponsored terrorism and insurgency through measures such as financial sanctions, consensus at the global level remains elusive. Over the past two decades, the unholy nexus between drug traffickers and terrorist groups has further undermined state security systems, compelling countries to wage a relentless war against this alliance.Tougher laws alone, however, are insufficient. Legal systems must be reformed to ensure speedy trials. The evolving tactics of terrorists have forced nations to constantly seek alternative strategies.The London Financial Summit Conference, convened by NATO states and Japan some years ago, marked an important step in discussing ways to strike at the roots of terrorism. Yet, only the creation of a common global platform against terror can yield lasting results.The sudden mushrooming of suicide squads worldwide remains one of the gravest challenges, demanding highly vigilant intelligence systems. As religiously motivated attacks rise, the outdated notion that "one man's terrorist is another man's freedom fighter" must be abandoned.Local populations, even at personal cost, must cooperate with law enforcement, while nations must adopt firm and immediate measures to psychologically weaken terrorist networks. Localised intelligence should guide context-sensitive security responses. Ultimately, combating terrorism requires a coordinated global effort. Nations must share intelligence, align strategies, and foster international cooperation to confront this pervasive menace.In an ever-changing environment, security forces must expand their capabilities by integrating specialised expertise and decades of experience in maintaining internal security. The most critical requirement is the creation of more effective mechanisms and advanced capacities to meet evolving security challenges.








# ధోనీ అస్సలు ప్రాక్టీస్ చేసేవాడు కాదు..

## 12 ఏళ్ల క్రితమే మానేశాడు: మాజీ ఫీల్డింగ్ కోచ్



టీమిండియా దిగ్గజ క్రికెటర్ మహేంద్ర సింగ్ ధోనీ ప్రాక్టీస్ గురించి మాజీ ఫీల్డింగ్ కోచ్, తెలుగు తేజం ఆర్ శ్రీధర్ సంచలన విషయాలను బయటపెట్టాడు. ధోనీ అస్సలు కీపింగ్ ప్రాక్టీస్ చేసేవాడు కాదని చెప్పాడు. 12 ఏళ్ల క్రితమే అతను వికెట్ కీపింగ్ ప్రాక్టీస్ చేయడం మానేశాడని తెలిపాడు. ప్రపంచంలోనే అత్యుత్తమ వికెట్ కీపర్లలో మహేంద్ర సింగ్ ధోనీ ఒకడు. వికెట్ల వెనుకాల రెప్పపాటు సమయంలో స్టంప్ ఔట్ చేయడం.. అసాధారణ క్యాచ్‌లు అందుకోవడం ధోనీ కీపింగ్ శైలి. 44 ఏళ్ల వయసులోనూ ధోనీ వికెట్ల వెనుకాల చాలా చురుకుగా ఉన్నాడు. బ్యాటింగ్‌లో తడబడుతున్నా.. కీపింగ్ విషయంలో మాత్రం వేలు పెట్టి చూపడానికి లేదు. అతని వికెట్ కీపింగ్ టెక్నిక్ సాధారణ పద్దతులకు భిన్నంగా ఉంటుంది.వికెట్లను చూడకుండా రనౌట్ చేయడం.. కచ్చితమైన డీఆర్ఎస్ నిర్ణయాలు తీసుకోవడం.. బ్యాటర్ల కదలికలకు తగ్గట్లు బౌలర్లతో వ్యూహాలు రచించడం వికెట్ కీపర్‌గా ధోనీ స్పెషాలిటీ. అయితే కీపింగ్‌లో ఇంతలా రాణించాలంటే ఎంతో ప్రాక్టీస్ అవసరం. సాధారణంగా వికెట్ కీపర్స్.. నెట్స్‌లో బ్యాటింగ్‌తో పాటు కీపింగ్ కూడా ప్రాక్టీస్ చేస్తారు. ధోనీ మాత్రం వికెట్ కీపింగ్ ప్రాక్టీస్‌ను 17 ఏళ్ల క్రితమే మానేశాడని తాజాగా ఓ ఇంటర్వ్యూలో శ్రీధర్ వెల్లడించాడు.'అంతర్జాతీయ క్రికెట్‌లో 8-9 ఏళ్లు ఆడిన తర్వాత ధోనీ వికెట్ కీపింగ్ ప్రాక్టీస్ చేయడం మానేశాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో తనకంటూ ఒక స్థానాన్ని ఏర్పరచుకునే ముందు అతను తన వికెట్ కీపింగ్ నైపుణ్యాలపై చాలా కష్టపడ్డాడు. భారత్ తరపున మూడు ఫార్మాట్లు ఆడటం మొదలుపెట్టినప్పుడు అతనిపై వర్క్‌లోడ్ ఎక్కువైంది. వికెట్ కీపింగ్ చేస్తున్నప్పుడు క్యాచ్‌లు పట్టడం, త్రోలు సేకరించడం ద్వారా తన చేతి వేళ్లు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని ధోనీ గ్రహించాడు. దాంతో కీపింగ్ ప్రాక్టీస్ చేయకూడదని నిర్ణయించుకున్నాడు.ప్రాక్టీస్ ఆపేయడం వల్ల తన కీపింగ్ నైపుణ్యాలు దెబ్బతినకుండా జాగ్రత్త పడ్డాడు. వికెట్ కీపింగ్ బదులుగా.. బాడీ మూమెంట్స్ కసరత్తులు చేసేవాడు. బంతి లేకుండా వికెట్ల వెనుకాల మూమెంట్స్ ఇచ్చేవాడు. అది అతను మెరుపు వేగంతో కీపింగ్ చేసేలా చేసింది.'అని శ్రీధర్ వెల్లడించాడు.అంతర్జాతీయ క్రికెట్ కెరీర్‌లో వికెట్ కీపర్‌గా ధోనీ 829 మంది ఔట్లలో పాలుపంచుకున్నాడు. ఇందులో 634 క్యాచ్‌లతో పాటు 195 స్టంపౌట్స్ ఉన్నాయి. ఇది వరల్డ్ రికార్డ్. ప్రాక్టీస్ లేకుండానే పదునైన క్రికెట్ పరిజ్ఞానంతో అతను రాణించగలిగాడు. 44 ఏళ్ల వయసులోనూ ఐపీఎల్ 2025 సీజన్‌లో సీఎస్‌కే తరపున 6 క్యాచ్‌లు పట్టడంతో పాటు 6 స్టంపౌట్స్ చేశాడు. ఇప్పటికీ అతని వికెట్ కీపింగ్‌లో పదును తగ్గలేదు.

# అల్కరాజ్ శుభారంభం.. విలియమ్స్ ఔట్!



ప్రతిష్టాత్మక టెన్నిస్ గ్రాండ్ స్లామ్ టోర్నీ యూఎస్ ఓపెన్ 2025లో రెండో సీడ్, స్పెయిన్ స్టార్ కార్లోస్ అల్కరాజ్ శుభారంభం చేశాడు. భారత కాలమానం సోమవారం రాత్రి జరిగిన పురుషుల సింగిల్స్ మ్యాచ్‌లో అల్కరాజ్ 6-4, 7-5, 6-4 తేడాతో అమెరికా ప్లేయర్ రీల్లీ ఓపెల్కాను ఓడించి రెండో రౌండ్‌కు దూసుకెళ్లాడు. రెండు గంటల ఐదు నిమిషాల పాటు సాగిన ఈ మ్యాచ్‌లో అల్కరాజ్ అసాధారణ ప్రదర్శన కనబర్చాడు.14 ఏస్‌లు కొట్టడంతో పాటు 6 డబుల్ ఫాల్ట్స్ చేశాడు. 32 అనవసర తప్పిదాలు చేసినప్పటికీ తను అనుభవాన్ని ఉపయోగించి అల్కరాజ్ విజయం సాధించాడు. బుధవారం జరిగే రెండో రౌండ్‌లో అల్కరాజ్.. ఇటాలియన్ టెన్నిస్ ప్లేయర్ మట్టియా బెల్లుసితో తలపడనున్నాడు.ఇతర మ్యాచ్‌ల్లో బ్రిటన్‌కు చెందిన ఐదో సీడ్ జాక్ డ్రేపర్ 6-4, 7-5, 6-7(7), 6-2తో అర్జెంటీనా క్వాలిఫైయర్ ఫెడెరికో అగస్టిన్ గోమెజ్‌పై విజయం సాధించాడు. నార్వేకు చెందిన 12వ సీడ్ కాస్పర్ రూడ్ 6-1, 6-2, 7-6(5) తేడాతో ఆస్ట్రియాకు చెందిన సెబాస్టియన్ ఆఫ్నర్‌ను ఓడించాడు.మహిళ సింగిల్స్‌లో సంచలన ఫలితం నమోదైంది. స్టార్ ప్లేయర్ వీనస్ విలియమ్స్ తొలి రౌండ్‌లోనే ఇంటిదారి పట్టింది. చెక్ రిపబ్లిక్‌కు చెందిన కరోలినా ముచోవా చేతిలో 6-3, 2-6, 6-1 తేడాతో ఓటమిపాలైంది. కజకిస్తాన్‌కు చెందిన తొమ్మిదో సీడ్ ఎలెనా రిబాకినా 6-3, 6-0 తేడాతో అమెరికా ప్లేయర్ జులియెటా పరేజాను ఓడించి రెండో రౌండ్‌లోకి సులువుగా ప్రవేశించింది. రెండుసార్లు గ్రాండ్ స్లామ్ ఛాంపియన్ బార్బోరా క్రెజిసికోవా 6-3, 6-2 తేడాతో కెనడియన్ ఓపెన్ విజేత విక్టోరియా ఎంబోకోను ఓడించింది.


# 'కల్కి కర్ణుడి సీన్.. చివరి క్షణాల్లో చూసేస్తాం'



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, టాలెంటెడ్ డైరెక్టర్ నాగ్ అశ్విన్ కాంబినేషన్ లో వచ్చిన కల్కి 2898 ఏడీ మూవీ ఎలాంటి హిట్ అయిందో అందరికీ తెలిసిందే. ఇండియన్ మూవీ స్థాయిని మరో రేంజ్ కు తీసుకెళ్లిందని చెప్పాలి. మహాభారతం నుండి ప్రేరణ పొంది తెరకెక్కించిన ఆ సినిమా.. దాదాపు రూ.1000 కోట్ల చేరువలోకి వెళ్లింది.సినిమాలో కృష్ణుడు, అర్జునుడు, కర్ణుడు, అశ్వత్థామ, ఉత్తర ఇలా చాలా క్యారెక్టర్స్ ను చూపించారు నాగ్ అశ్విన్. అనేక మంది స్టార్ నటీనటులను రంగంలోకి దించారు. అయితే సినిమా చివర్లో ప్రభాస్ కర్ణుడిగా కనిపించిన విషయం తెలిసిందే. అర్జునుడికి, అశ్వత్థామకి యుద్ధం జరుగుతుండగా కర్ణుడిగా ప్రభాస్ ఎంట్రీ ఇస్తారు.అర్జునుడిగా స్టార్ హీరో విజయ్ దేవరకొండ, అశ్వత్థామగా బాలీవుడ్ బిగ్ బి అమితాబ్ బచ్చన్ యాక్ట్ చేశారు. మొత్తానికి ప్రభాస్, విజయ్, అమితాబ్ ఉన్న సీన్ అయితే వేరే లెవెల్ లో సినీ ప్రియులను మెప్పించింది. ఆ తర్వాత ఓటీటీలోకి వచ్చాక కూడా తెగ అలరించింది. కొద్ది రోజుల క్రితం ఆ సీన్ ను నెట్ ఫ్లిక్స్ పోస్ట్ చేసింది.పవర్ ఫుల్ సూర్యపుత్ర కర్ణగా ప్రభాస్ అంటూ యూట్యూబ్ లో షేర్ చేసింది. లక్షల్లో వ్యూస్ వచ్చిన ఆ సీన్ ను హైప్ ఇస్తూ.. రీసెంట్ గా నెట్ ఫ్లిక్స్ ఇండియా పెట్టిన పోస్ట్ ఫుల్ వైరల్ అవుతోంది. మీరు ఇంకా రెండు నిమిషాల 15 సెకన్లు మాత్రం జీవిస్తారని డాక్టర్ చెప్పగా.. సూర్యపుత్ర ప్రభాస్ కర్ణ వీడియో చూస్తామనేలా తాజాగా పోస్ట్ పెట్టింది.ప్రస్తుతం నెట్ ఫ్లిక్స్ పోస్ట్ తెగ చక్కర్లు కొడుతోంది. ఆ సీన్ లో కర్ణుడిగా ప్రభాస్ లుక్ అదిరిపోయిందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. వేరే లెవెల్ లో ఉంటుందని అంటున్నారు. చెప్పాలంటే.. గూస్ బంప్స్ తెప్పిస్తుందని చెబుతున్నారు. ఎన్నిసార్లు చూసినా ఇంట్రెస్టింగ్ గానే ఉంటుందని, ఇప్పుడు నెట్ ఫ్లిక్స్ ఇంకా హైప్ క్రియేట్ చేస్తుందని అంటున్నారు.ఆ సీన్ విషయానికొస్తే.. అర్జునుడు, అశ్వత్థామ మధ్య యుద్ధం జరుగుతుంది. అప్పుడు అశ్వత్థామపై అస్త్రం ప్రయోగిస్తాడు అర్జునుడు. అప్పుడే ఓ యోధుడి బాణం వచ్చి బ్రహ్మాస్త్రాన్ని ఢీకొడుతుంది. దీంతో అర్జునుడి రథం వెనక్కి వెళ్లిపోతుంది. ఆ తర్వాత అర్జునుడు ప్రయోగించిన బాణంతో ఆ యోధుడి రథం 10 అడుగులు వెనక్కి వెళ్లిపోతుంది. ఆ సమయంలో సూర్యపుత్ర వికర్తన కర్ణ అనే డైలాగ్ వస్తుండగా.. ప్రభాస్ ఎంట్రీ ఇస్తారు. కాగా, కల్కి సీక్వెల్ లో కర్ణుడు పాత్ర కీలకమని తెలుస్తోంది.


# 19 ఏళ్ల తర్వాత ఆ సూపర్ హిట్ కాంబో కుదురుతుందా?

టాలీవుడ్ సీనియర్ హీరో వెంకటేష్ చాలా కాలం తర్వాత సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ ను అందుకున్నారు. ఆ సినిమా సక్సెస్ ఇచ్చిన జోష్ లో ఉన్న వెంకటేష్ నెక్ట్స్ సినిమాల విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. సంక్రాంతికి వస్తున్నాం ఇచ్చిన సక్సెస్ ను కంటిన్యూ చేయాలని చూస్తున్న వెంకీ ఎంతో ఆలోచించి తన నెక్ట్స్ మూవీని మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ దర్శకత్వంలో అనౌన్స్ చేశారు.ఇప్పటికే వెంకీ- త్రివిక్రమ్ సినిమా పూజా కార్యక్రమాలతో మొదలవగా సెప్టెంబర్ నుంచి షూటింగ్ మొదలవనున్నట్టు టాక్ వినిపిస్తోంది. త్రివిక్రమ్ డైరెక్టర్ గా మారాక వెంకీతో చేస్తున్న మొదటి సినిమా కావడంతో ఈ కాంబినేషన్ పై మంచి అంచనాలున్నాయి. ఓ వైపు త్రివిక్రమ్ సినిమా చేస్తూనే వెంకీ పలువురు డైరెక్టర్లను కలుస్తూ వారు చెప్పే కథలను వింటున్నారు.అందులో భాగంగానే వెంకీ ఒకప్పటి స్టార్ డైరెక్టర్ అయిన వి.వి వినాయక్ తో సినిమా చేసే ఛాన్సుందని అంటున్నారు. వినాయక్ వెంకీ కోసం ఓ మాస్ ఎంటర్టైనర్ స్క్రిప్ట్ పై వర్క్ చేస్తున్నారని, త్వరలోనే వెంకీని కలిసి కథ చెప్పాలని చూస్తున్నట్టు తెలుస్తోంది. అన్నీ అనుకున్నట్టు జరిగితే ఈ ఎగ్జైటింగ్ కాంబినేషన్ సెట్స్ పైకి వెళ్లే అవకాశముంది.2006లో వెంకటేష్, వినాయక్ కాంబినేషన్ లో లక్ష్మి సినిమా రాగా ఆ సినిమా భారీ విజయాన్ని అందుకుని వెంకీ కెరీర్లో స్పెషల్ మూవీగా నిలిచింది. ఆ తర్వాత వీరిద్దరి కలయికలో మరో సినిమా వచ్చే అవకాశముందని అప్పట్లో వార్తలొచ్చాయి కానీ అది నిజం కాలేదు. ఇప్పుడు మళ్లీ 19 ఏళ్ల తర్వాత వీరిద్దరి కలయికలో సినిమా అంటూ వార్తలు రావడం, అది కూడా లక్ష్మీ సినిమాను ఏ జానర్ లో అయితే తీశారో అదే జానర్ లో అని వార్తలు రావడం అందరికీ ఆసక్తికరంగా మారింది. ఇంటెలిజెంట్ సినిమా ఫ్లాప్ అవడంతో చాలా కాలం గ్యాప్ తీసుకుని తర్వాత హిందీలో ఛత్రపతి సినిమాను రీమేక్ చేసి అక్కడ కూడా నిరాశనే చవిచూసిన వినాయక్ ఇప్పుడు వెంకీతో అయినా హిట్ అందుకుంటారేమో చూడాలి.



# పరమ్ సుందరి...విమర్శలకు జాన్వీ చెక్ పెట్టిందలా!

సిద్దార్థ్ మల్హోత్రా-జాన్వీ కపూర్ జంటగా తుషార్ జలోటా దర్శకత్వంలో 'పరమ్ సుందరి' చిత్రం అన్ని పనులు పూర్తి చేసుకుని రిలీజ్ కు రెడీ అవుతోంది. మరికొన్ని



గంటల్లోనే చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో జాన్వీ కపూర్ మలయాళీ యవతి పాత్రలో మెప్పించబోతుంది. దీక్షా పట్టా సుందరై దామోదరం పిళ్లై పాత్రలో జాన్వీ కనిపించనుంది. అయితే జాన్వీ కపూర్ ఇలా మలయాళ యువతి పాత్రలో నటించడంపై విమర్శలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఓ హిందీ నటి మాప్రాంతానికి చెందిన అమ్మాయి పాత్రలో నటించడం ఏంటని మాలీవుడ్ నుంచి కొంత వ్యతిరేకత వ్యక్తమవుతుంది.దీనిలో భాగంగా కొంతమంది మాలీవుడ్ నటీమణులు జాన్విని విమర్శించారు. ఆ పాత్రలో నటించే అవకాశం తుషార్ తమకు ఇవ్వకుండా హిందీ యువతికి ఇవ్వడం ఏంటని సోషల్ మీడియా వేదికగా ప్రశ్నించారు. జాన్వీకంటే గొప్పగా తాము నటించగలమని..ఆ పాత్ర తమతోనే సాధ్యమవుతుందని ధీమా వ్యక్తం చేసారు. జాన్వీ లాంటి పెద్ద కుటుంబం నుంచి వచ్చిన నటీమణులు వల్ల తమ లాంటి వారికి అవకాశం రావడం లేదని ఆవేదన చెందారు. మొత్తంగా ఈ సినారే లో జాన్వీ ఎక్కువగా హైలైట్ అయింది.తాజాగా ఈ విమర్శలకు జాన్వీ తెలివిగా ఫుల్ స్టాప్ పెట్టే ప్రయత్నం చేసింది. పరమ్ సుందరి తాను కేవలం కేరళ యువతి పాత్రలో మాత్రమే కాకుండా తమిళ యువతిగాను కనిపిస్తానంది. తన మూలాలు కేరళలో లేవని...తనది కానీ, తన తల్లి శ్రీదేవి గాను మలయాళీలు కాదంది. కానీ అక్కడ సంస్కృతి, సంప్రదాయాలు తానుప్పుడూ గౌరవిస్తానని...అక్కడ వాతావరణం....క్రమశిక్షణ ఎంతో గొప్పగా ఉంటుందన్నారు. ఆ ప్రాంతానికి చెందిన అమ్మాయి పాత్రలో తాను నటించడం ఓ అదృష్టంగా పెర్కొంది.'ఓనం' పండుగ ప్రత్యేకత గురించి చెప్పుకొచ్చింది. అవకాశం వస్తే అక్కడ పరిశ్రమలోనూ సినిమాలు చేస్తానంది. దీంతో జాన్వీపై వ్యక్తమవుతోన్న విమర్శలకు తాత్కాలికంగా ఫుల్ స్టాప్ పడే అవకాశం ఉంది. అయినా ఏ సినిమాలోనైనా హీరోయిన్ గా ఎవర్ని తీసుకోవాలన్నది? ఆ సినిమా డైరెక్టర్ మీద ఆధార పడుతుంది. ఏ ప్రాంతం నటి పాత్రలోనైనా నటీమణులు నటించే స్వేచ్ఛ ఉంది. కానీ ఇక్కడ జాన్వీ శ్రీదేవి కుమార్తె కావడంతో? ఆమెనే టార్గెట్ గా విమర్శలు చేసినట్లు హైలైట్ అవుతుంది. ఏది ఏమైనా ఈ నెగివిటీ వల్ల పరమ్ సుందరి కి మంచి పబ్లిసిటీ దక్కింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM